ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వాలి: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకులు చాలీచాలని జీతాలతో గొడ్డు చాకిరీ చేయించుకుంటున్న ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కనీస వేతనం చెల్లించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి ద్రవిడ సురేష్ కోరారు శుక్రవారం రా.రా గ్రంథాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీతో పాటు ఉపాధ్యాయుల శ్రమను దోచుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు చాలీచాలని అతి తక్కువ జీతాలతో పని పని చేయించుకుంటున్నారు రోజుకు 10 గంటలు పని చేయించుకుంటున్నారని అంతేకాకుండా అడ్మిషన్లు టార్గెట్లు ఇచ్చి చేయిస్తానని అయినా వారికి శ్రమకు తగ్గ ఫలితం లేదని శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రోజు రోజుకు నిత్యవసర వస్తువులు పెరిగిపోతున్నాయని, జ్వరం వచ్చినా చికిత్స కోసం వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారని, ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థలలో వేల రూపాయలు ఫీజులు ఉన్నాయన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు ఎనిమిది గంటల పని విధానం, కనీస వేతనం అమలు చేసి నెలకు 25 వేల రూపాయలు తక్కువ కాకుండ ఇవ్వాలని వారి సంక్షేమం, వారి పిల్లలకు పనిచేస్తున్న పాఠశాలలో లోనే ఉచిత విద్యను అందించాలని కోరారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు గుర్తింపు కార్డులు ఇచ్చి బ్యాంకు ద్వారా జీతాలు అందించాలని కోరారు కనీస వేతనం ఇవ్వని పాఠశాలల్లో గుర్తింపును రద్దు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నగర సహాయ కార్యదర్శి బి.సంజీవ్, ఉపాధ్యక్షులు పి.నాగార్జునలు పాల్గొన్నారు.

29న నియోజకవర్గ టీడీపీ విస్తృతస్థాయి సమావేశం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని రాజ రాజేశ్వరి కళ్యాణ మండపంలో ఈనెల 29 న సాయంత్రం నాలుగు గంటలకు కడప నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రెడ్డప్పగారి మాధవి పేర్కొన్నారు. ద్వారకా నగర్ లోని ఆమె నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు సమావేశానికి తప్పక హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, నగర అధ్యక్షుడు శివ కొండారెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంపీ సురేష్, నగర ప్రధాన కార్యదర్శి జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాల గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న చెకుముకి సైన్స్ సంబరాల గోడ పత్రికను జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి మరియు సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి రాజశేఖర్ రాహుల్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీరాములు, బాలబయన్న, వెంకట్రామ రాజు, సరస్వతి, సునీత, కామేశ్వరమ్మ, వెంకటేశ్వర్లు, సిటి అధ్యక్షులు శివరామ్, జిల్లా కోశాధికారి సమీర్ భాష, రాయల్ కరిముల్లా, సుబ్బయ్యలు గోడపత్రికను ఆవిష్కరించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ వారి సహకారంతో జన విజ్ఞాన వేదిక ఈ సంబరాలను నిర్వహిస్తున్నదని తెలియజేశారు. ఈ సైన్స్ సంబరాల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలలో 8, 9, 10వ తరగతులు చదువుతున్న విద్యార్థులు పాల్గొంటారని తెలియజేశారు. పాఠశాల స్థాయి పరీక్ష నవంబర్ 10న, మండల స్థాయిలో నవంబర్ 30న, జిల్లా స్థాయిలో డిసెంబర్ 17న రాష్ట్ర స్థాయి జనవరి 27,28 తేదీలలో జరుగుతుందని తెలియజేశారు. ఈ సంబరాలలో సైన్స్ ప్రయోగాలు, వేమన పద్యాలు, మ్యాజిక్ లాంటి రకరకాల కార్యక్రమాలు ఉంటాయి. వీటిలో విజేతలు గా ప్రభుత్వ పాఠశాలల నుంచి ఒక టీం, ప్రైవేట్ పాఠశాలల నుంచి ఒక టీం ప్రకటిస్తారు. కావున అన్ని పాఠశాలల వారు పాల్గొనాలని కోరారు.

పాడి రైతులకు నగదు ప్రోత్సాహం: ఓఎస్డీ

విశాలాంధ్ర-పులివెందుల: జగనన్న పాలవెల్లువ పథకంలో భాగస్వాములైన 3,225 మంది పాడి రైతులకు అమూల్ సహకార సంఘం నగదు ప్రోత్సాహకాన్ని అందజేసిందని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఓఎస్ డీ కార్యాలయంలో శుక్రవారం అయన ఏరియా కోఆర్డినేటర్ నీలకంఠారెడ్డితో కలిసి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ అమూల్ కేంద్రాలకు పాలు పోస్తున్న అర్హులైన పాడి రైతులకు ఒక లీటరుకు 50 పైసల వంతున నగదు ప్రోత్సాహకాన్ని రైతుల ఖాతాలకు విడుదల చేసినట్లు తెలిపారు. పాల డైరీలను బలోపేతం చేసే లక్ష్యంతో జాతీయ స్థాయిలో పేరుగాంచిన అమూల్‌తో కలిసి ప్రభుత్వం 2019 డిసెంబర్‌లో జగనన్న పాలవెల్లువ పథకానికి శ్రీకారం చుట్టిందని ఆయన పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గంతో పాటు వీరపునాయుని పల్లె, పెండ్లిమర్రి మండలాలో 3,225 మంది అర్హత కలిగిన పాడి రైతులకు సుమారు 21 లక్షలా 70 వేలా 62 రూపాయలను కానుకగా ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఏడాదికి 180 రోజులు అమూల్ కేంద్రాలకు పాలు పోసిన వారు ఇందుకు అర్హులన్నారు. జగనన్న పాలవెల్లువ పథకాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకొని వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవాలని కోరారు.

న్యాయం కోసం ఆంజనేయునికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-సిద్ధవటం : న్యాయం గెలవాలి, తమ అధినేత నారా చంద్రబాబు నాయుడు బయటికి రావాలని రాజంపేట పార్లమెంట్ నాయకుడు గంటా నరహరి ఆదేశాల మేరకు సిద్ధవటం మండల టిడిపి శ్రేణులు ప్రసన్న అంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సిద్ధవటం మండలం భాకరాపేట ప్రసన్న ఆంజనేయస్వామి గుడిలో చంద్రబాబు నాయుడు అరెస్టుపై ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు, కాడే శ్రీనివాసులు నాయుడు , గంజి సుబ్బరాయుడు, మాట్లాడుతూ మా జాతీయ నాయకుడు నారా చంద్రబాబునాయుడు పై అక్రమ కేసు పెట్టి దాదాపు 47 రోజులు కావస్తున్న అధికార వైసిపి పార్టీ ఎటువంటి సాక్షాలు చూపలేదని, వారు తెలిపారు నారా భువనేశ్వరి చేస్తున్న న్యాయం గెలవాలి బస్సు యాత్రను ప్రతి ఒక్క టిడిపి నాయకుడు కార్యకర్త విజయవంతం చేయాలని, ఆంజనేయుని ఆశీస్సులతో రెట్టించిన ఉత్సాహంతో రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి సైకో ప్రభుత్వాన్ని గద్దే దించి, టిడిపి ఆధ్వర్యంలో రామరాజ్యాన్ని స్థాపించేందుకు కృషి చేయాలని అయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలినేని సుబ్బరాయుడు, పొట్ట శివ ప్రసాద్ , పెద్ద సుబ్బయ్య , వంకర సుబ్బయ్య, మునగపాటి రఘు, రెడ్డయ్య నాయుడు, నాగేంద్ర, భూపతి,నరేష్,సురేష్, సుబ్రమణ్యం, పోలేరయ్య, కొండవీటి సింహం, లోకేష్,కుమార్, శివ, పెద్దపల్లి నరసింహులు తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కమ్ముకుంటున్న కరువు మేఘాలు

అయోమయంలో పప్పుశనగ రైతులు

విశాలాంధ్ర-పులివెందుల: కరువు మేఘాలు క్రమక్రమం గా కమ్ముకుంటుండటంతో అన్నదాతలు ఆందోళన చెందు తున్నారు. ముఖ్యంగా పప్పుశనగ రైతులు అయోమయానికి గురవుతున్నారు. ఖరీఫ్ ఎలాగూ నష్టం తెచ్చిపెట్టినా కనీసం రబీ సీజన్‌లోనైనా తమ కష్టాలు గట్టెక్కుతాయన్న ఆశలు ఆవిరవుతు న్నాయి. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొనండంతో అన్నదాతకు కంటిమీద కరువైంది. ఆదుకుంటాయనుకున్న ఈశాన్య రుతుపవనాలు ఇంత వరకు వాటి జాడ కనిపించలేదు. సాధారణంగా అక్టోబరులో ప్రవేశించాల్సిన ఈశాన్య రుతుపవనాలు ఇంత వరకు వాటి కదలికలేదు. దీంతో అన్నదాత మరింత ఆవేదనకు గురికావాల్సి వస్తోంది. అదును దాటి వచ్చిన వర్షాలు ఎలాంటి ప్రయోజనాలు కలిగించవని రైతులు చెబుతున్నారు. సకాలంలో వర్షాలు లేకపోతే రైతు పరిస్థితి దయనీయంగా ఉంటుంది. రుతుపవనాల ఆధారంగా వర్షాలు ఆధారపడి ఉంటాయి. వీటివల్ల బలమైన వర్షాలు వస్తే రైతులకు బహుళ ప్రయోజనాలు సిద్ధిస్తాయి. లేదంటే కష్టాలు కన్నీళ్లు ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రబలంగా వీచే గాలుల దిశ మారినప్పుడు రుతుపవనాలు సంభవిస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇవి ఏడాదికి రెండు పర్యాయాలు సంభవిస్తాయి. జూన్ లో ప్రవేశించే వాటిని నైరుతి రుతుపవనాలని అలాగే అక్టోబర్లో ప్రవేశించే వాటిని ఈశాన్య రుతుపవనాలు అని పిలుస్తారు. వీటివల్ల కురిసే వర్షాల ఆధారంగా రైతులు వివిధ రకాల పంటలు సాగిస్తారు. ఈ ఏడాది జూన్ లో ఏటా వచ్చే నైరుతి రుతుపవనాలు కాస్త మందగించాయి. ఆలస్యంగా ప్రవేశించిన వాటి ప్రభావం ఉసురుమనిపించాయి. కేవలం నేలను తడిపి వెళ్లే వర్షాలు మాత్రమే వచ్చాయని రైతులు చెబుతున్నారు. సంపూర్తిగా పదును వర్షాలు వస్తేనే రైతులకు ఉపయోగకరంగా ఉంటాయి. నైరుతి రుతుపవనాలు ఖరీఫ్ లో సాగించే పంటలకు దోహదపడతాయి. ఈ దఫా ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో అరకొరగా వచ్చిన వర్షాలకు ఆశపడి వేరుశనగ, పత్తి పంటలను వేశారు. తదుపరి వర్షాలు లేకపోయేసరికి వేరుశనగ ముందుకే పరిమితమైంది. ఇక పత్తి పంట కూడా రైతులకు నిరాశ మిగిల్చింది. పైరు మధ్యలో వర్షాభావ పరిస్థితుల్లో నెలకొనడం. వీటికి తోడు ఎర్రనక్క తెగులు సోకడం వంటి కారణాలవల్ల దిగుబడి పూర్తిస్థాయిలో తగ్గిపోయింది. అటు వేరుశనగ ఇటు పత్తి రెండు పంటలు దెబ్బతీయడంతో రైతులు నిరుత్సాహానికి గురయ్యారు. తాజాగా రవి పరిస్థితి కూడా రైతులకు ప్రతికూలంగా ఉంది. రవి సీజన్ లో ప్రధాన పండగ బుడ్డ సెనగ వేయడానికి రైతులు సిద్ధమయ్యారు. కానీ వర్షాలు లేకపోవడంతో రైతులు బుడ్డ సెనగ సాగు పట్ల నిరుత్సాహంతో ఉన్నారు. ఈపాటికి వర్షం వచ్చి ఉంటే సుమారు నెల పైరు తయారయ్యేది. ఆ తరువాత వర్షాలు వచ్చినా రాకపోయినా మంచు ప్రభావంతో బుడ్డ సెనగ సులువుగా చేతికందుతుందని రైతులు చెబుతున్నారు. ఇక సాధారణంగా అక్టోబర్ లో ప్రవేశించే ఈశాన్య రుతుపవనాలు డిసెంబర్ లో నిష్క్రమి స్తాయి. కానీ ప్రస్తుతం బుడ్డ సెనగ సాగుకు సమయం దాటి పోతుందేమోనని రైతులు ఆవేదనకు గురవుతున్నారు. నవంబరు ఆఖరి వరకు బుడ్డ సెనగ అంత సాగించడానికి సమయం ఉందని రైతులు తెలిపారు. కానీ ఇప్పటివరకు చినుకు జాడలేదు పరిస్థితి ఇలాగే కొనసాగితే తమ పరిస్థితి ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. వీలైనంత త్వరలో ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించాలని తద్వారా మంచి వర్షాలు కురవాలని ఆశిద్దాం.

పాఠశాలకు మ్యూజికల్ డెక్కు వితరణ

విశాలాంధ్ర-కాశినాయన : కాశి నాయన మండలంలోని మూలపల్లి ప్రాథమిక పాఠశాలకు ఇండియన్ రైల్వే ఉద్యోగి వెంకటరమణ మ్యూజికల్ డెక్కు, స్పీకర్ను వితరణగా అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ఆచారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన శిష్యుడైన వెంకటరమణ తన వివాహ సందర్భంగా మూలపల్లి ప్రాథమిక పాఠశాలకు 5వేల రూపాయలు విలువచేసే మ్యూజికల్ డెక్కు, స్పీకరు అందజేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు వెంకటరమణకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలకు విలువైన వస్తువులు వితరణ చేయడంపై రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్, తెలుగు పండిట్ జ్యోతి మహేష్ కుమార్ హర్షం వ్యక్తంచేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర - వల్లూరు : కడప-తాడిపత్రి జాతీయ రహదారి పాపాగ్ని నది వద్ద మూడు వాహనాలు లారీ, టాటా ఏసీ, ద్విచక్ర వాహనం ఒకదానికి ఒకటి ఢీకొని సంఘటనలో ఇద్దరికీ గాయాలైనట్లు వల్లూరు ఎస్సై పెద్ద ఓబన్న తెలిపారు. గురువారం ఎస్ఐ అందించిన వివరాల మేరకు కమలాపురం నుంచి కడపకు వెళ్తున్న లారీ స్పీడ్ బ్రేకర్ వద్ద వేగంగా వచ్చి బ్రేక్ వేయడంతో వెనుక వస్తున్న ద్విచక్ర వాహనాలను ఢీకొనడంతో ఆ వెనుక వస్తున్న టాటా ఏసీ మూడు వాహనాలు ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడుకి కాలు విరిగింది టాటా ఏసీ అదుపుతప్పి పల్టీ కొట్టగా డ్రైవర్ కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 ద్వారా కడప రిమ్స్ కు తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

ఆశ్రమవాసులకు అన్నదానం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం వీరనారాయణస్వామి ఆశ్రమంలో శుక్రవారం ఆశ్రమ వాసులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పులివెందుల పట్టణానికి చెందిన చెంచెల సుబ్బరాయుడు 26వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కుమారుడు సుబ్రమణ్యం కోడలు రమ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఇదే రోజున లీలావతీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమంలో కూడా ఆశ్రమవాసుకలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా తమ తండ్రి జ్ఞాపకార్థం ఏదో ఒక సామాజిక కార్యక్రమం చేపడుతున్నానని సుబ్రమణ్యం ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో రమ, సుబ్రమణ్యం దంపతుల కుమార్తెలు సుమతి, రేవతి, శాంతి, జ్యోతి, ఆశ్రమ నిర్వాహకుడు రామ్మోహన్ పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటకు వస్తాడు

విశాలాంధ్ర-అట్లూరు : ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ప్రతి పక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడుని రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూర్వతో అక్రమ కేసు బదలాయించి అరెస్టు చేయించారని రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని న్యాయం మా వైపే ఉందని రాష్ట్ర ప్రజలందరూ మా నాయకులు చంద్రబాబుపై చూపించిన ప్రేమ ఎప్పటికీ మరువలేనిదని వారందరూ ఆశీస్సులతో నిర్దోషిగా బయటకు వస్తారని అట్లూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి తెలియజేశారు. అట్లూరు మండల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు తప్పుడు కేసులు పెట్టిన మా కార్యకర్తలు ఎవరు భయపడే స్థితిలో లేరని ప్రజాక్షేత్రంలో మీ ఓటమి తధ్యమన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా చంద్రబాబు నాయుడు విజయం తధ్యమని అలాగే బద్వేల్ నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తనయుడు రితీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేగా నిలబెట్టిన అభ్యర్థి విజయం తధ్యమని వారు జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు పట్టణంలో ట్రాఫిక్ మళ్లింపు

ఇంచార్జ్ డీఎస్పీ నాగరాజు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: నేడు ప్రొద్దుటూరు పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సామాజిక సాధికారత యాత్ర సంధర్భంగా జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించి నట్లు ఇంచార్జ్ డీఎస్పీ నాగరాజు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన ఎస్ఐలు, సీఐలు, ట్రాఫిక్ సిబ్బందితో త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేస్టేషన్ రోడ్డులోని వైవీఆర్ కళ్యాణమండపం నుండి రామేశ్వరం, గాంధీరోడ్డు మీదుగా విజయ్‌కుమార్ సర్కిల్, రాజీవ్ సర్కిల్, శివాలయం వరకు యాత్ర ఉన్నందున మధ్యాహ్నం 12గంటల నుండి పట్టణంలో బస్టాండు వైపు నుండి గాంధీరోడ్డు వైపు మరియు గాంధీరోడ్డు, వైఎంఆర్ కాలనీ వైపు నుండి బస్టాండు వైపు వెళ్లే వారు ఇరువైపుల రింగ్ రోడ్డు మీదుగా రాకపోకలు సాగించాలని అన్నారు. జమ్మలమడుగు వైపు నుండి వచ్చే బస్సులు ప్రొద్దుటూరు టౌన్‌లోనికి రాకుండా పొట్టిపాడు క్రాస్ రోడ్డు ద్వారా రాకపోకలు సాగించాలని, మైదుకూరు వైపు నుండి వచ్చే బస్సులు పట్టణంలోని రాకుండా ఆర్టీసి బస్టాండు దగ్గర నుండి రాకపోకలు సాగిస్తాయని, రాజుపాళెం నుండి వచ్చే బస్సులు మల్లెలమ్మ గుడి వరకే అని, ఎర్రగుంట్ల వైపు నుండి వచ్చే బస్సులు పట్టణంలోని రాకుండా వాసవి సర్కిల్ నుండి సినీహబ్ ద్వారా కొత్తబస్టాండ్ నుండి రాకపోకలు సాగిస్తాయని అన్నారు. కావున ప్రజలు తప్పకుండా ఈ సూచనలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని కోరారు.

చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంల బయటికి వస్తారు

విశాలాంధ్ర-జమ్మలమడుగు : అక్రమ కేసులు జైల్లోకెళ్లిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు' మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి కడిగిన ముత్యంలో బయటకు వస్తారని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దేవగుడి భూపేష్ రెడ్డి అన్నారుబీ జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద పసుపల మోటులో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తేరు రోడ్డు పసుపుల ఆసుపత్రి సందులో "బాబుతో నేను " భవిష్యత్తుకు గ్యారెంటీ "కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ టిడిపి మినీ మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు.రాష్ట్ర వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. అనంతరం మాట్లాడుతూ నేడు ఆంధ్రప్రదేశ్ లో ఏవిధంగా పాలన సాగుతుందో ప్రజలు గమనిస్తున్నారన్నారు.చంద్రబాబు ను దాదాపు 50 రోజులుగా జ్యుడీషియల్ రిమాండ్ లో ఉంచి బెయిల్ రాకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. చంద్రబాబు హెల్త్ బుల్ టెన్ ను బయటికి చెప్పకుండా అణగతొక్కుతున్నారని తెలిపారు. ఈరోజు నారా భువనేశ్వరి కూడా నిజం గెలవాలంటూ బస్సు యాత్ర మొదలు పెట్టారన్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా టిడిపి నేతలు,కార్యకర్తలు ధైర్యం కోల్పోకుండా ముందుకు సాగుతున్నారని, తాటాకు చప్పుళ్లకు భయపడరని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివ నాథ్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి,బాల పుల్లారెడ్డి, మహేంద్ర, మోహన్ రెడ్డి, శంకర్ రెడ్డి, భాష, పెద్ద పుల్లారెడ్డి, చిన్న పుల్లా రెడ్డి,గైబు, మునేష్, జగదీష్,ఆదినారాయణ రెడ్డి, గోపాల్ రెడ్డి, నాని, జగన్నాయకులు, మహబూబ్ బాషా, గోపాల్,శంకర్ రెడ్డి,వెంకటరమణ, గిరి, మునుస్వామి, దేవేంద్ర, మాలిక్, షరీఫ్, గౌస్ పీర్, సుబహాన్, ఖాదర్ వల్లి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ అనుచరుడు బాబుపై బైండోవర్ కేసు నమోదు

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు: సీఐ

విశాలాంధ్ర-పీలేరు:-పీలేరు: శాంతిభద్రతలకు వికాసం కలిగిస్తే సహిం చేది లేదంటూ పీలేరు మోహన్ రెడ్డి ఎస్ఐ నర సింహుడు అన్నారు. పీలేరు క్రాస్ రోడ్డులో ఉషా మొబైల్స్ యజమాని బాబు పీలేరు తిరుపతి మార్గంలో జర్నలిస్ట్ కాలనీలో నాన్ జర్నలిస్టుగా నివాసం ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ల పరపతిని తన అక్రమ వ్యవహారాలకు వినియోగించుకుంటూ వైకాపా అనుచరుడి గా చలామణి అవుతున్నాడు. ఈ నేపథ్యంలో జర్నలిస్ట్ కాలనీలో తన ఆగడాలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా శృతి మించాయి. ఈ క్రమంలో జర్నలిస్ట్ కాలనీలో తాను కరెంట్ పోల్స్, మురుగునీటి కాలువలు, వాటర్ పైప్ లైన్ ఇంటిం టికి టాపులు తన ఖర్చులతో ఏర్పాటు చేసాను. జర్నలిస్టులందరూ చేతకాని వారు అంటూ జర్నలిస్టు లపై రాయలేని భాషలో దుర్భాషలాడుతూ భయభ్రాంతులకు గురి చేశారు. ఈ విషయమై జర్నలిస్టులందరూ కలసి ఇతను పై పోలీసులకు ఫిర్యాదు చేయాలని అనుకుంటున్న సమాచారం తెలుసుకుని ఎంపీపీ సతీష్ రెడ్డి కైనా సరే.. ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కైనా గానీ, ఎంపీ మిథున్ రెడ్డి కైనా గాని చెప్పుకున్నా నన్నె వరూ ఏమీ చేయలేరు అంటూ స్థానిక జర్నలిస్టులపై విరుచుకు పడ్డాడు. పరిస్థితి శ్రుతి మించుతుండడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసుల రాకతో మరింతగా రెచ్చిపోయి తాను కూడా జర్నలిస్టుని అంటూ పోలీసు లతో వాగ్వాదం చేశాడు. మద్యం మత్తులో ఉన్న బాబును గమనించిన పోలీసులు ఉదయాన్నే పోలీస్ స్టేషన్కు వచ్చి మాట్లాడాలని హెచ్చరించి ఇంటిలోనికి పంపి వేశారు. శుక్రవారం ఉదయం జర్నలిస్టులందరు ఐకమత్యంగా పీలేరు పోలీస్ స్టేషన్ చేరుకుని దౌర్జన్యంగా వ్యవహరించిన వైకాపాన్నిచారెడ్డి బాబు పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో సీఐ మోహన్ రెడ్డి ఆదేశాలతో ఎస్ఐ నరసింహుడు తన సిబ్బందితో దౌర్జన్యం చేసిన బాబు ను అదుపులోకి తీసుకుని బైండ్ ఓవర్ కేసు నమో దు చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా మరోసారి ప్రవర్తిస్తే చట్టపరం గా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాను ప్రవర్తించిన తీరుపై తనదే తప్పు అని ఇకపై అలా ప్రవర్తించనని బాబు జర్నలిస్టుల సమక్షంలో పోలీసులకు హామీ ఇచ్చాడు.

శ్రీనివాస్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-రాయచోటి: రాయలసీమ పర్యటనలో భాగంగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు, సుంకర శ్రీనివాస్‌లు పార్టీ పదవులు పొందినందుకు గాను సన్మానించడం జరిగింది. కడప నగరంలో జరిగిన పార్టీ మీటింగ్ లో పాల్గొని ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఇందులో భాగంగా కాపు సంక్షేమ సేన అన్నమయ్య జిల్లా అధ్యక్షురాలు రెడ్డి రాణి, కాపు సంక్షేమ సేన అన్నమయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్ బాబు, కాపు సంక్షేమ సేన అన్నమయ్య జిల్లా ఐటి కోఆర్డినేటర్ నాగార్జున మరియు జన సైనికులు పాల్గొని, మీడియా ప్రతినిధుల సమావేశంలో పార్టీ సిద్ధాంతాలు గురించి, పార్టీ బలోపేతం గురించి మాట్లాడారు. అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు.

రహదారుల భద్రతకు.. పటిష్టమైన చర్యలు చేపట్టాలి: జేసీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రహదారుల భద్రత కోసం అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా జేసీ జి.గణేష్ కుమార్ సంబందిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో లో.. జేసీ జి.గణేష్ కుమార్ అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేసీ గణేష్ కుమార్ మాట్లాడుతూ.. అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందన్నారు. జనాభాతో పాటు వాహనాల వినియోగం కూడా పెరుగుతున్న నేపథ్యం లో.. రవాణా శాఖ, అనుబంధ శాఖల అధికారులు రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇటీవలి కాలంలో కడప-నెల్లూరు ప్రధాన రహదారిలో చోటు చేసుకున్న భారీ రోడ్డు ప్రమాదం పలు కుటుంబాల్లో విషాదాన్ని నింపిందని.. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా.. కట్టుదిట్టమైన చర్యలను తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా వున్న పోలీస్ మరియు ఇంజనీరింగ్ అధికారులని ఆదేశించారు. ముఖ్యంగా స్కూల్స్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే ప్రతి పెట్రోల్ బ్యాంకులు, కమర్షియల్ కాంప్లెక్స్ ల వద్ద సిసి కెమేరా లను ఏర్పాటు చర్యలు తీసుకోవాలని, అలాగే.. మలుపుల వద్ద బ్యారికెడ్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలను పొందుపరచాలన్నారు. బ్లాక్ స్పాట్స్ ను గుర్తించడం, లాంగ్ డ్రైవ్ లో వచ్చే డ్రైవర్లకు అక్కడక్కడా రెస్ట్ ఏరియాలు, రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ శాఖల వారీగా వారి సంభందిత రహదారులపై తాజాగా జరిగిన ప్రమాదాలను విశ్లేషించి, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతా సమన్వయ కమిటీ మెంబర్ కన్వీనర్, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ మీరా ప్రసాద్, ఆర్ అండ్ బి ఎస్.ఇ. మహేశ్వర్ రెడ్డి, ఆర్ అండ్ బి (ఎన్ హెచ్ డివిజన్)ఈఈ విజయ్ భాస్కర్ రెడ్డి, డి.ఎం.హెచ్.ఓ డా. నాగరాజు, రిమ్స్ సూపరింటెండెంట్ డా. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో ఎస్సి, ఎస్టీ, బిసి,మైనారిటీలకు పెద్ద పీట

గడప గడపకు కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారి టీలకు పెద్ద పీఠ వేసి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ అన్నారు. శుక్రవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా...3 వ డివిజన్ కార్పొరేటర్ ముమ్మడి మానస, ఇంచార్జి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో పద్మావతి నగర్ సచివాలయం-2 పరిధిలోని స్థానిక ఆటో నగర్, పి.ఎస్. నగర్ దగ్గర నుండి ప్రారంభించి పలు వీధులు, ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో 3 డివిజన్ కార్పొరేటర్ ముమ్మడి మానస, ఇంచార్జి సుదర్శన్ రెడ్డి, ఇతర కార్పొరేటర్లు నాగేంద్ర ప్రసాద్, బాలకృష్ణ రెడ్డి, శ్రీరంజన్ రెడ్డి, చెన్నయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ బాబుగారు నాగయ్య, వైస్ చైర్మన్ ఇబ్రహీం మియా, ఈస్ట్ జోన్ అధ్యక్షులు తోట కృష్ణ, నాయకులు నరపురెడ్డి సుబ్బారెడ్డి, షఫీఉల్లాహ్, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, అహమ్మద్, బి.హెచ్. రహీం, కోవైట్ సుబ్బారెడ్డి, సూర్యనారాయణ, కృష్ణ రెడ్డి, మహేష్, శ్రీనివాసులురెడ్డి, రవి, కిరణ్, శివారెడ్డి, నాయకురాళ్ళు జింక జయలక్ష్మి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ దశలో ఉన్న వివిధ పనులను పూర్తి చేయాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గంలో నిర్మాణ దశలో ఉన్న వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా రెండు వేల కోట్ల రూపాయలతో జరుగుతున్న పంచాయతీరాజ్ భవనాలు, ఆర్ అండ్ బి పరిధిలోని రోడ్లు, బిల్డింగ్ లు, జగనన్న పక్కా గృహాల నిర్మాణాలను పూర్తి చేయడానికి సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలు పూర్తి చేయడంలో అధికారులదే కీలకపాత్ర అన్నారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉప సర్పంచ్ తోట శివసాయి, హౌసింగ్ డిఇఇ కుప్పస్వామి, ఆర్డబ్ల్యూఎస్ డిఇఇ ఎం మహేశ్వర, పంచాయతీరాజ్ డిఇఇ తిప్పన బాలనరసింహులు, 5 మండలాల ఎంపిడిఓలు జాషువా , విజయరావు, ఎస్ శివరామిరెడ్డి, రఘురాం, వరప్రసాద్, పాల్గొన్నారు.

అభిమానికి చరవాణి ద్వారా నల్లారి పరామర్శ

విశాలాంధ్ర-పీలేరు:- పార్టీలతో పనిలేదు అతను టిడిపి, వైసిపి, జనసేన, బిజెపిల పార్టీలకు చెందిన కార్యకర్త అనేది ఏవి చూడకుండా తన దగ్గరకు వచ్చి ఫలానా సమస్య ఉంది ఆదుకోండి అంటే వారికి అభయహస్తం ఇవ్వడమే కాకుండా ఆ సమస్యను పరిష్కరించగలిగే ఏకైక జనంమెచ్చిన నేత పీలేరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాత్రమేనని ఆయన అభిమాని, అభిమాని యొక్క కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.గతంలో తాటిపర్తి గంగాధరం నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి దగ్గరకు వెళ్లి ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలన్న ఓ చిన్న సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లగా సునాయాసంగా పరిష్కరిష్కరించగలిగిన నేపథ్యంలోఆ విషయం గుర్తు పెట్టుకున్నారు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి. ఈ నేపథ్యంలో దసరా సెలవుల తర్వాత బుధవారం పాఠశాలలు పున ప్రారంభమయ్యాయి.పీలేరు కు చెందిన తాటిపర్తి గంగాధరం పీలేరు మండలంలోనీ జంగంపల్లి ప్రధాన ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. పీలేరు నుండి తన ద్విచక్ర వాహనంలో విధులు నిర్వహించేందుకు గంగాధరం వెళుతున్న తరుణంలో అదే మార్గంలో వస్తున్న ఆటో అతివేగంగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో గంగాధరంకు తలపైన తీవ్రమైన గాయాలయ్యాయి దీంతో 108 ద్వారా స్థానికులు పీలేరు ప్రభుత్వాసుపత్రి, మెరుగైన వైద్యం కోసం వేలూరు సిఎంసి హాస్పిటల్ వద్దకు తీసుకెళ్లారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి నిజం గెలవాలి అనే కార్యక్రమంలోభువనేశ్వరి వెంటే ఉండి క్షణం తీరిక లేకుండా ఉన్న నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రమాద ఘటన సమాచారాన్ని తెలుసుకొని అక్కడ నుండే చరవాణి ద్వారా తన అభిమానికి,అభిమానికి ప్రమాదం ఎలా జరిగింది ఇప్పుడు ఎలా ఉన్నారని ఆ కుటుంబ సభ్యులతో పరామర్శించారు.ఈ సందర్భంగా ఆ అభిమాని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ జనం మెచ్చిన నేత, మంచి మనిషినల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చరవాణి ద్వారా పరామర్శించడం జరిగిందని అన్నారు. తన అభిమాని అంటే ఏదైనా ఆపద కలిగితే ఒక్క క్షణం ఆగడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, అందుకే అంటారు కాబోలు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి నరిలేరు నీకెవ్వరు అని ఆ కుటుంబీకులు తెలపడం విశేషం.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



సిబ్బంది సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత: ఎస్పీ

విశాలాంధ్ర-కడప : పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు 'గ్రీవియన్స్ డే' నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు, ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది మొత్తం 18 మంది బదిలీలు, వ్యక్తిగత , స్పౌస్, చిల్డ్రన్స్ మెడికల్ సమస్యల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. సిబ్బందికి యొక్క ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు.

టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన అన్నమాచార్య విద్యార్థి

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : స్థానిక చింత కొమ్మదిన్నె మండల పరిధిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి సౌత్ జోన్ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ అనంతపురం జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయ టేబుల్ టెన్నిస్ పోటీలకు మా అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈ ఈ ఈ ఫైనల్ ఇయర్ చదువుతున్న మోహన్ అనే విద్యార్థి మరియు కంప్యూటర్ సైన్స్ విభాగంలో మొదటి సంవత్సరం చదువుతున్న ఏ ప్రైయిమ్ అనే విద్యార్థి ఎంపికైనట్లు వారు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు కళాశాల ప్రిన్సిపల్ తో పాటు ఫిజికల్ డైరెక్టర్ రాజేష్ మరియు అన్ని విభాగాధిపతుల అధ్యాపకులు అభినందించారు.

నేడు జీఎస్టీపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జీఎస్టీ పై అవగాహన సదస్సు ఈనెల 28న నిర్వహిస్తున్నట్లు ఏపీ ట్యాక్సేషన్ ఆడిటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పఠాన్ షరీఫ్ ఖాన్ ఒక ప్రకటన పేర్కొన్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు అప్సర సర్కిల్ వద్ద ఉన్న శ్రీనివాసా రెసిడెన్సిలో సదస్సు ప్రారంభమవుతుందని తెలిపారు. టాక్స్ పేయర్స్, డీలర్లు, ఆడిటర్లు, చార్టెడ్ అకౌంటెంట్స్ హాజరుకావాలని పేర్కొన్నారు. ఉమ్మడి కడప జిల్లా జాయింట్ కమిషనర్ కల్పన, డిప్యూటీ కమిషనర్ అసిస్టెంట్ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు జీఎస్టీ పై అవగాహన కల్పిస్తారని తెలిపారు.

అందుబాటులో పంట నమోదు జాబితా

విశాలాంధ్ర - వల్లూరు : ఖరీఫ్ ఈక్రాప్ పంట నమోదు జాబితా సామాజిక తనిఖీ కొరకు మండలంలోని ప్రతి రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అందుబాటులో ఉంచామని మండల వ్యవసాయ అధికారిని సాయి జ్యోతి తెలిపారు. గురువారం ఈ పంట అర్హుల జాబితాను అన్ని రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉందన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని మాట్లాడుతూ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు వారి వివరాలు రైతుల పేర్లు, సర్వే నెంబర్లు, పంటవిస్తీర్ణం, పంట సాగు పద్ధతి తదితర వివరాలు నమోదులో ఎక్కడైనా పొరపాట్లు జరిగి ఉంటే వాటి సరిచేసుకునేందుకు ఈనెల 29 వరకు గడువు ఉందన్నారు. జాబితాలో అభ్యంతరాలు ఏవైనా ఉంటే వ్రాతపూర్వకంగా తెలియజేయాలి అన్నారు. ఖరీఫ్ 2023 ఈ పంట నమోదు అన్ని రకాల పంటల సాగు విస్తీర్ణం 5634 ఎకరాల పంట నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు గ్రామ వ్యవసాయ నాయకులు సునీల్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావాలు అలవరచుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలను అలవరచుకోవాలని బ్రహ్మపథం రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు వైఎస్సార్ జిల్లా పులివెందులకు చెందిన పొట్టిపాటి మాధవాచారి అన్నారు. రాష్ట్రీయ బ్రహ్మసేన వర్కింగ్ కమిటీ ప్రెసిడెంటుగా ఆయన నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు ఆధ్యాత్మిక భావాలు ఎంతో అవసరమన్నారు. యువత సన్మార్గంలో నడవడానికి ఆధ్యాత్మిక ప్రవచనాలు ఎంతో దోహదపడతా యన్నారు. బ్రహ్మపథం కూడా మనిషి జీవన విధానం జీవిత లక్ష్యం నేర్పుతుందన్నారు. యోగ, ధ్యానం, వ్యాయామంతో పాటు ఆధ్యాత్మిక భావాలను అలవరచుకుంటే సమాజం పురోభివృద్ధి చెందుతుందన్నారు. నాపై ఎంతో నమ్మకంతో అప్పగించిన గురుతర బాధ్యతను నెరవేర్చేం దుకు కృషి చేస్తానన్నారు. అలాగే నాకు పదవి అప్పగించిన కాలజ్ఞాని పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఉపాసకులు, బ్రహ్మపథం గురూజీ డాక్టర్ కృష్ణమాచార్య వారికి అభినందనలు తెలుపుకుంటున్నానన్నారు. నా ఈ బాధ్యతను శక్తివంచన లేకుండా నిర్వహిస్తానని వెల్లడించారు.

నేడు అంజన్న ఆలయం మూసివేత

విశాలాంధ్ర-పులివెందుల: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో వెలసిన శ్రీవీరాంజనేయస్వామి ఆలయ తలుపులు శనివారం సాయంత్రం 5గంటలకు మూసివేయనున్నట్లు ఈవో ముకుందరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ శనివారం రాత్రి 1.05గంటల తర్వాత వేకువ జామున వరకు రాహు గ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా దేవాదాయ శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. అనంతరం ఆదివారం ఉదయం 5గంటలకు శుద్ధి పుణ్యాహ వాచనం తర్వాత ఉదయం 7గంటల నుంచి పునర్దర్శనం కల్పిస్తామని తెలిపారు. ఈ విషయాన్ని భక్తులు గ్రహించాలని ఆయన కోరారు.

అమృతవనం ఏర్పాటుకు మట్టి సేకరణ

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పిలుపుమేరకు నరేంద్ర మోడీ ఢిల్లీలో అమృతవనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ఇంటి ఇంటి నుంచి మట్టి సేకరించి అమృతం వనం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం మండలాలకు గాను అమృతం కోసం జరిగింది. శుక్రవారం మైదుకూరు భారతీయ జనతా పార్టీ కార్యాలయం నుంచి మట్టి సేకరించిన కలశాలు పాటు పార్టీ నాయకులు కడప జిల్లా నుంచి రాష్ట్ర పార్టీ కార్యాలయం అయిన విజయవాడకు చేరుకొని తర్వాత అక్కడినుంచి ఢిల్లీకి చేరుకొని అమృతావనం కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమాని ముందుండి నడిపించిన మైదుకూరు అసెంబ్లీ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు, మైదుకూరు మండల అధ్యక్షులు రామిశెట్టి రామకృష్ణ , నోటి వెంకటేశ్వర రెడ్డి, శ్రీయపు రెడ్డి శివరామలక్ష్మి రెడ్డి వీరిని మైదుకూరు పార్టీ కార్యాలయం నందు సత్కరించి పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీతో సాగనంపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి , చాపాడు మండల అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, చాపాడు మండల ప్రధాన కార్యదర్శి చిన్న గోపాల్ రెడ్డి నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని గెలిపించండి

'బాబు' అరెస్టుతో ప్రభుత్వ కుట్ర బహిర్గతం- రైతన్న వెతలపై దృష్టి సారించండి: ప్రభుత్వానికి 'భూపేష్' సలహా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించి రిమాండ్‌లో ఉంచడం ద్వారా రాజకీయ లబ్ది పొందాలని ప్రయత్నిస్తోందని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ తెదేపా బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక పురపాలిక పరిధిలోని సున్నపుబట్టీల ప్రాంతంలో బాబుతో నేను, భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా భూపేష్ పార్టీ శ్రేణులతో కలిసి కాలనీలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వైసీపీ కుట్రలను ప్రజలకు వివరించారు. కాలనీలో పలువురు పలు సమస్యలను భూపేష్‌దృష్టికి తీసుకువచ్చారు. మరో ఆరు మాసాల్లో టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు కానున్నదని వెనువెంటనే ఈ ప్రాంతంలోని సమ స్యలను పరిష్కరించడం జరుగుతుం దని ఆయన హామీ ఇచ్చారు. భూపేష్ విలేకరులతో మాట్లాడుతూ విపక్ష పార్టీలపై కుట్రలు మాని ముంచుకొస్తున్న కరువుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులతో ఖరీఫ్ సీజన్‌లో సాగైన పంటలు ఎండిపోయాయని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వం వెంటనే నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లింపుపై ప్రకటన జారీ చేయాలని భూపేష్ డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులను ఉచితంగా పంపిణీ చేయాలని ఆయన కోరారు. పురపాలికల్లో ఆస్తి పన్ను పెంచి ప్రజలను ఆర్థిక ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సబబని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

టీడీపీని గెలిపించండి: జరుగనున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించడం ద్వారా రాష్ట్రాభివృద్ధికి బాసటగా నిలవాలని భూపేష్ నియోజకవర్గ ప్రజలను కోరారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమానికి ఆద్యుడైన చంద్రబాబును ప్రజల మనసుల్లోని ఎవరూ చెరిపివేయలేరని భూపేష్ అన్నారు. కాలనీలో టీడీపీ శ్రేణులకు సాదరస్వాగతం లభించింది. జమ్మలమడుగు, ఎర్రగుంట్ల పురపాలికల్లో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో భూపేష్ స్వయంగా ఈ కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రజలతో మమేకం అవుతున్న తీరు చూపరులను ఆకర్షిస్తోంది. సమస్యల పరిష్కారం పట్ల హామీలు ఇస్తున్న విధానం రాజకీయ పరిశీలకులను ఆలోచింపచేస్తోంది. క్షేత్రస్థాయిలో భూపేష్ నేరుగా ప్రజలను కలుసుకుంటున్న తీరు ఆకట్టుకుంటోందని చెప్పవచ్చు. జమ్మలమడుగులోని ఓ హెూటల్‌లో భూపేష్ దోసె వేసి ప్రజలను, పార్టీ శ్రేణులను ఉత్సాహపరచడం విశేషం. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మండల పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామిరెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమృత కలశ యాత్రను దీవించండి

విశాలాంధ్ర-పులివెందుల: అమృత కలశ యాత్రను ఆశీర్వదించాలని కడప నెహ్రూ యువ కేంద్రం అధ్యక్షుడు మణికంఠ, పులివెందుల స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్య క్షుడు రాజు లు కోరారు. వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన మట్టిని ఢిల్లీకి తీసు కెళ్లేందుకు సరంజామ సిద్ధం చేసుకుని ఆ మేరకు ఢిల్లీకి వెళ్లేందుకు శుక్రవారం పయనమయ్యారు. ఈ సందర్భంగా మణికంఠ, రాజులు మాట్లాడుతూ అమృత మహెూ త్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి పవిత్రమైన మట్టిని సేకరించేమ న్నారు. ఈ ఏడాది ఆగస్టు 9వ తేదీన ఆజాదీ కా అమృత్ మహెూత్సవం కార్యక్రమం ప్రారంచారన్నారు. దేశం కోసం త్యాగం చేసిన వీరాధి రులకు నివాళులర్పించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. దేశమంతటా మేరీ మాటీ మేరా దేశ్ పేరిట కార్యక్రమాలు ఏర్పాటు చేశారన్నారు. భారతదేశం మట్టి అలాగే పరాక్రమం ఏకీకృతం చేయడమే ప్రధాని మోదీ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం భారతదేశ. స్వేచ్ఛ పురోగతి ప్రయాణాన్ని గుర్తు చేస్తుందన్నారు. భూమితో అనుసంధానం చేయడం ద్వారా మన వీరులను గౌరవించడం వల్ల జాతీయ అహంకార భావాన్ని కలిగిస్తుందన్నారు. అలాగే భారతదేశ ప్రతిష్టాత్మకమైన వారసత్వాన్ని రక్షించడానికి భవిష్యత్ తరాలకు ఈ కార్యక్రమం స్ఫూర్తినిస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల స్వాతంత్ర సమరయోధు లు అలాగే మరణించిన స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలను సన్మానించడం కోసం సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. రాష్ట్ర పోలీసు నుండి పదవీ విరమణ పొందిన సిబ్బందిని అదేవిధంగా విధి నిర్వహణలో వారి ప్రాణాలను త్యాగం చేసిన దళాల ధైర్యవంతుల కుటుంబాలను కూడా సత్కరిస్తారన్నారు. దేశ భవిష్యత్తు కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా తాము సేకరించిన మట్టిని శుక్రవారం తీసుకు వెళ్తున్నామని కావున అందరూ ఆశీర్వదించాలని వాడు కోరారు.

గంగవరంతో పలువురు భేటీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : అధికారు వైసీపీ అసమ్మతి నేత గంగవరం శేఖర్‌రెడ్డితో పలువురు భేటీ అయ్యారు. స్థానిక ఆయన కార్యాలయంలో ఎర్రగుంట్లతో పాటు మం డల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన పలువు రు భేటీ అయి రాజకీయాలపై చర్చిం చారు. గంగవరం త్వరలో విపక్ష టీడీపీలో చేరనున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో వీరి భేటీ ప్రాధాన్యతను సంతరించుకొంది. భేటీలో మండల పరిధిలోని పి.వెంకటాపురం గ్రామ ఉప సర్పంచ్ నాగరాజు, టీడీపీ శ్రేణులు కోడూరు శివశంకర్‌రెడ్డి, ఎర్రగుంట్లకు చెందిన నరసింహారెడ్డి, శ్రీనివాసులు, అబ్దుల్, సుధాకర్, చిలమకూరు పులికొండ తదితరులు ఉన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

విశాలాంధ్ర-జమ్మలమడుగు : దిగువపట్నం కాలనీలోని ఓ ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలింది. వివరాల్లోకి వెళితే దిగువ పట్నం కాలనీకి చెందిన బోసం కళావతి కూలీ పనులు చేసుకుంటా తన ఇద్దరు పిల్లల్ని చూసుకుంటూ ఉండేది. పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి బయటకు వెళ్ళింది. ఆ ఇంటి లోనుంచి విపరీతంగా మంటలు, పొగ రావడం చూసినా చుట్టుపక్కల ప్రజలు అగ్నిమాపక సిబ్బంది కి సమాచారం అందించారు. వారొచ్చి మంటలు అదుపు లోకి తెచ్చేలోపే ఇల్లు మొత్తం పూర్తిగా కాలిపోయింది ధ్వంసం అయింది. సుమారు 3 లక్షలు వరకు నష్టం జరిగింది అని చెబుతున్నారు.

ఇసుక రవాణాపై ఘర్షణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని ఇల్లూరు గ్రామ సమీపంలో గల పెన్నా నది నుంచి ఇసుకను తరలిస్తున్న వ్యవహారంలో శుక్రవారం ఘర్షణ చోటు చేసుకుంది. జైప్రకాష్ పవర్ వెంచర్ సంస్థ నిర్వాహకులు గత కొద్దిరోజులుగా ఇక్కడి నుండి ఇసుకను రవాణా చేస్తున్న సంగతి తెలిసిందే. అనుమతుల కన్నా ఎక్కువ ఇసుకను తరలించుకుపోతున్నట్లు ఇల్లూరు గ్రామా నికి చెందిన వైసీపీ నేత దస్తగిరి రెడ్డి ఆరోపించి ఇదివరకే ఒకమారు రవాణాను అడ్డు కున్న సంగతి తెలిసిందే. అంతేకాకుండా రాష్ట్ర హైకోర్టు ద్వారా ఇసుక రవాణాపై స్టే ఉత్తర్వులు కూడా సాధించారు. అయినప్పటికీ ఇసుక రవాణా ఆగకపోవడంతో శుక్రవారం గ్రామానికి చెందిన కొందరు రవాణాను అడ్డుకొనే ప్రయత్నం చేశారు. చిన్నపాటి ఘర్షణ జరిగినట్లు సమాచారం. ఇల్లూరు గ్రామానికి చెందిన ముగ్గురి పై సదరు కాంట్రాక్టరు అనుచరులు దాడి చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయంపై ఇప్పటి వరకు కలమల్ల పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందకపోవడం గమనార్హం.

చిలమకూరులో చిల్లర దుకాణం సీజ్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని చిలమకూరు ఎస్‌బీఐ ఏటీఎం పక్కన గల చిల్లర దుకాణాన్ని అధికారులు శుక్రవారం సీజ్ చేసిన ఘటన చోటుచేసుకుంది. ఈ దుకాణంలో నిర్ణీత గడువు ముగిసిన సరుకులను విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ప్రొద్దుటూరు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ హరిత సారధ్యంలో తనిఖీలు నిర్వహించారు. మండల తాహసీల్దార్ నాగేశ్వరరావు, ఎర్రగుంట్ల సీఐ ఈశ్వరయ్య, ఎస్ఐలతో కలిసి హరిత అక్కడికి చేరుకొని దుకాణంలోని వస్తువులను క్షుణ్ణంగా పరిశీలించారు. కొన్ని వస్తువులు నిర్ణీత గడువు ముగిసినప్పటికీ విక్రయిస్తున్నట్లు తేలడంతో కేసు నమోదు చేసి దుకాణాన్ని సీజ్ చేశారు.

వేతనాల చెల్లింపులో ఎపిసి కృషి అభినందనీయం: ఎస్టీయు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సమగ్రశిక్షలో పని చేస్తున్న కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యో గుల వేతనాల చెల్లింపులో ఎపిసి (అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్) ఎ.ప్రభాకర్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు కడపలోని సమగ్రశిక్ష కార్యాలయం నందు వివిధ సమస్యలపై ఎపిసిని కలిసిన సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ గత మూడు, నాలుగు నెలలుగా సమగ్రశిక్ష పథకం కింద రాష్ట్రంలోని ఎంఇవో ఆఫీసులు, స్కూల్ కాంప్లెక్స్‌లు, కెజిబివిలు, సహిత విద్యాకేంద్రాలు, ఉన్నత పాఠశాలలు తదితర కార్యాలయాల యందు సిఆర్పీలు, సిఆర్టీలు, ఎంఐఎస్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఐఇఆర్టీలు, అకౌంటెంట్లుగా పని చేస్తున్న వారందరికీ జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, సంఘ పక్షాన ఎపిసి ఎ.ప్రభాకర్ రెడ్డిని కలిసి, వారి ఇబ్బందులను గురించి, చర్చించిన వెంటనే స్పందిస్తూ, ప్రత్యేక చొరవ తీసుకుని, ఎప్పటికపుడు వచ్చిన బడ్జెట్‌కు మిగులు నిధులు జోడించి, మిగిలిన జిల్లాలకు ఆదర్శంగా జిల్లాలోని కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ సెప్టెంబరు నెలాఖరు వరకు జీతాలు చెల్లించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా నాడు నేడు ద్వారా పాఠశాలలకు సరఫరా చేసిన నీటిశుద్ధి యంత్రాలు సక్రమంగా పనిచేయడం లేదని వాటిని మరమ్మత్తులు చేయించాలని, నిధుల కొరతతో రెండవ దశ నాడు నేడు పనులు ఆగిపోయాయని అటువంటి వాటికి నిధులు మంజూరు చేయాలని, ప్రహరీ గోడలు లేని పాఠశాలలకు నిధులు మంజూరు చేయాలని, పాఠశాలలకు నిర్వహణా నిధులు మంజూరు చేయాలని కోరారు. స్పందించిన ఎపిసి రాష్ట్ర పథక సంచాలకుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బి.సుబ్బారెడ్డి, పి.ఖదీర్ భాష పాల్గొన్నారు.

ఘనంగా ఆరోగ్య సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్ల మండలం రంగసముద్రం రెండవ సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి గారు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధా గారు ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, చిత్తా విజయ ప్రతాపరెడ్డి, జెడ్పిటిసి ఎం ప్రసాద్ స్థానిక సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఆరోగ్యానికి సంబంధించి ఎక్కువ నిధులను కేటాయించి సామాన్యులకు కూడా వైద్యం అందుబాటులో ఉండే విధంగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని అలాగే ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ప్రతి ఇంటికి డాక్టరు గ్రామాల్లో తిరిగి వారికి సంబంధించినటువంటి ఏమైనా జబ్బులు ఉంటే మందులు ఉచితంగా ఇవ్వడం ఇంకా ఆపరేషన్ సంబంధించి ఏమైనా జబ్బులు ఉంటే వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేయించడం చేయించిన తర్వాత వారికి 5000 రూపాయలను ప్రభుత్వం ఇవ్వడం జరుగుతున్నదని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు రాజీవ్ ఆరోగ్యశ్రీ సామాన్య ప్రజలు కూడా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో ఆపరేషన్లు చేయించుకోవడం జరిగిందని ఇప్పుడు జగనన్న వచ్చిన తర్వాత ఇంకా ప్రజలకు దగ్గరగా ఆరోగ్యశ్రీలో జబ్బులను ఎక్కువ చేర్చడం సామాన్య ప్రజలకు కూడా వైద్యం అందుబాటులో ఉండే విధంగా చేస్తున్నారని కావున జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని 2024 లో జగనన్న ముఖ్యమంత్రి కావాలని రావాలని ప్రజలను కోరారు.

సామాజిక బస్సుయాత్ర చేయడం విడ్డూరం : టీడీపీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రభుత్వం సామాజిక బస్సుయాత్ర చేయడం విడ్డూరంగా ఉందని, ప్రొద్దుటూరులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలలో పూర్తి వ్యతిరేకత ఉందన్న భావనతోనే వైసీపీ సామాజిక బస్సుయాత్ర చేస్తున్నారని టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ బీసీ కులానికి చెందిన నంద సుబ్బయ్యను అతి కిరాతకంగా చంపారని, అదేవిధంగా బీసీ నేత మూర్తిపై భౌతిక దాడి చేసినందుకా బస్సు యాత్ర చేస్తున్నారా అని సూటిగా ప్రశ్నించారు. ఈ వైకాపా నాలుగున్నర ఏళ్ల కాలంలో రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు ఏ మేలు చూకూర్చారని అని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అంబేద్కర్ విదేశి విద్యకు జగన్ విదేశి విద్య అనే పేరు మార్చి దళితులకు ద్రోహం చేశారన్నారు. అదేవిధంగా దుల్హన్ పథకాన్ని రద్దుచేసి మైనార్టీలను నట్టేట ముంచారన్నారు. ముస్లింలకు ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటుచేస్తామని మాట ఇచ్చిన జగన్ మాట తప్పారన్నారు. వైకాపా ప్రభుత్వంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఒరిగింది ఏది లేదని వారిపైను భౌతికంగా దాడులు పెరిగాయన్నారు. మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవికి మున్సిపాల్టీలో ఎలాంటి ప్రాధాన్యత లేదని, బీసీలకు రాజ్యాంగాధికారంలో 10శాతం రిజర్వేషన్లు తొలగించి రాజ్యాంగ పదవులకు దూరం చేశారని అన్నారు.

కరువును ఎదుర్కొనే సామర్థ్యం ప్రభుత్వానికి లేదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రాయలసీమలో తలెత్తుతున్న కరువును ఎదుర్కొనే సామర్థ్యం వైకాపా ప్రభుత్వానికి ఏమాత్రం లేదని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి తేల్చి చెప్పారు. ద్వారకా నగర్‌లోని ఆయన నివాసంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్రాగునీటికి, సాగునీటికి సమస్య మొదలైన, వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ ఇంతవరకు లేదని, అధికారుల తీరును ఎత్తి చూపారు. తెలుగుదేశం పార్టీ పాలనలో కరువును ఎదుర్కొనేందుకు సమీక్ష సమావేశం నిర్వహించి కరువు నివారణపై దృష్టి సారించే వారమని ఆయన గుర్తు చేశారు. కరువు పరిస్థితులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు తెలియపరిచే ప్రజా ప్రతినిధులు లేకపోవడం దౌర్భాగ్యం అన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబును జైలు నుండి బయటకు రాకుండా ఉంచేందుకు, ఈ ప్రభుత్వం వద్ద నిధులు పుష్కలంగా ఉన్నాయని, కరువు నివారణకు మాత్రం నిధులు ఉండవని చెప్పారు. కరువు నివారణ చర్యలు చేపట్టి, సీమ రైతాంగాన్ని ఆదు కోవాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళనకు సిద్ధమవుతామని ఆయన వైకాపా ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

సురక్ష పేదల ఆరోగ్యానికి శ్రీరామరక్ష

విశాలాంధ్ర-పులివెందుల: వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదల ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌లు అన్నారు. పట్టణ పరిధిలోని నగరిగుట్ట అర్బన్‌హెల్త్ సెంటరులో శుక్రవారం వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో 402 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఖరీదైన వైద్యసేవలు అందించేందుకు ముఖ్యమంత్రి జగన్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఇంటి ముంగిటనే వైద్యసేవలు లభిస్తాయన్నారు. బిపి, షుగర్, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు కూడా సురక్ష కార్యక్రమం ఎంతో దోహదపడతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు వివి నరసింహారెడ్డి, సివిల్ సప్లై రాష్ట్ర డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టరు మురలీధర్, మున్సిపల్, సచివాలయ, ఆశా, పాల్గొన్నారు.

సామాజిక సాధికారత గురించి మాట్లాడే హక్కు వైసీపీకి లేదు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: సామాజిక సాధికారత గురించి మాట్లాడే హక్కు వైసీపీకి లేదని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి విమర్శించారు. వేంపల్లెలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సామాజిక అంశం పేరిట వైసీపీ బస్సు యాత్రలు నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బస్సు యాత్ర చూస్తుంటే వంద ఎలుకలను తిన్న పిల్లి కాశీ యాత్ర చేసినట్లుగా ఉందన్నారు. రైతులకు సంకెళ్లు వేసిన ప్రభుత్వం ఏదంటే అది ఒక వైసీపీనే అన్నారు. బాదుడే భాదుడు కార్యక్రమం ద్వారా బలహీన వర్గాల పై ఆర్థిక భారం మోపిందని ధ్వజమెత్తారు. అమ్మ ఒడి నాన్న బుడ్డికి చాలడం లేదన్నారు. వైకాపా సామాజిక సాధికారిత గురించి మాట్లాడే అర్హత ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉందని తులసి రెడ్డి తెలిపారు..బిజెపి,టిడిపి,వైకాపా,జనసేన పార్టీలు పుట్టక ముందే బిసిలకు రిజర్వేషన్లు కల్పించిన పార్టీ కాంగ్రెస్. పార్టీయే అన్నారు. స్థానిక ప్రభుత్వాలలో బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు, మైనారిటీలకు విద్యా,ఉద్యోగాలలో,స్థానిక ప్రభుత్వాలలో 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌పార్టీకే దక్కుతుం దన్నారు. 63 సంవత్సరాల క్రితమే దళితుడైన సంజీవయ్యను ముఖ్య మంత్రిగా, పీసీసీ అధ్యక్షునిగా చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. జగన్‌కు నిజంగా సామాజిక సాధికారిత పట్ల చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి ,వైకాపా అధ్యక్ష పదవుల్లో ఒక దానిని బీసీ, మైనారిటీ వర్గాల వారికి కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ సవాల్ విసిరుతోందని, తన సవాల్‌ను స్వీకరించాలని తులసి రెడ్డి పేర్కొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు



విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆశీస్సులతో శ్రీకనుమ పోలేరమ్మ వారి ఆలయం నందు విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు అంగరంగా వైభవంగా నవంబర్ 17వ తేవి నుండి 19వ తేది వరకు నిర్వహిస్తారు. ఆలయ ఫిట్ పర్సన్ శంకర్‌బాలాజి, మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఈ సంధర్భంగా వేద పండితులు ప్రత్యేక హెూమంలో అభిషేకాలు, వివిధ కార్యక్రమాలతో పాటు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారని, అత్యంత వైభవంగా పండుగ జరుగుతాయన్నారు.

బీసీల సామాజిక, ఆర్థిక అభివృద్ధి దిశగా వైకాపా ప్రభుత్వం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: బీసీల సామాజిక, ఆర్థిక అభివృద్ధి దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేసిం దని టీటీడి బోర్డ్ మెంబర్ సిద్దవటం యానాదయ్య పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలలోని 139 ఉప కులాలకు 59కార్పొరేషన్లు ఏర్పాటుచేశామని, గడిచిన నాలుగున్నర సంవత్సరాల పాలనలో ప్రతి సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పించిన ఘణత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిదే అన్నారు. టీటీడీలో నాయి బ్రాహ్మణుల సమస్యలపై పోరాడటానికి తాను అదే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా పార్టీ తనను గుర్తించి, వారి సమస్యలపై పోరాటానికై తనను టీటీడీ బోర్డ్ మెంబర్‌గా ఎంపిక చేసిందని గుర్తుచేశారు. ఆర్థికంగా, రాజకీయంగా బీసీలు అభివృద్ధి చెందాలంటే జగన్‌మోహన్ రెడ్డి మరోమారు ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. నేడు పట్టణంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజిక వర్గంలో బస్సుయాత్ర నిర్వహిస్తున్నామని, కావున అన్ని సామాజిక వర్గాల ప్రజలు ఈ బస్సుయాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

సభా స్థలిని పరిశీలించిన ఎమ్మెల్సీ తలసీల రఘురాం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: నేడు పట్టణంలో జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా శివాలయంలో సర్కిల్‌లో జరిగే సభాస్థలిని సామాజిక సాధికార బస్సుయాత్ర కో-ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలసీల రఘురాం ఎమ్మెల్యే రాచమల్లుతో కలిసి పరిశీలించారు. ఈ యాత్రలో వైకాపా నాయకులు, ప్రజలు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, పోలీస్ కంప్లైంట్ అథారిటి మెంబర్ కాకర్ల నాగశేశారెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర అన్నమయ్య జిల్లా

జిల్లా ఓటరు ముసాయిదా జాబితా ప్రచురణ

- పారదర్శకంగా ముసాయిదా ఓటర్ల జాబితాకు రూపకల్పన- 2024 జనవరి 5న తుది జాబితా ప్రకటన: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం జిల్లాలో 13,58,165 మంది ఓటర్లతో నేడు ముసాయిదా జాబితాను ప్రచురించడం జరిగిందని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలిపారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ 2024 ప్రక్రియలో భాగంగా మొత్తం 13,58,165 మంది ముసాయిదా ఓటర్ల జాబితా రూపొందించడం జరిగిందని, ఇందులో పురుష ఓటర్లు 6,68,575మంది, మహిళా ఓటర్లు 6,89,452 మంది, థర్డ్ జెండర్ 138మంది ఉన్నట్లు పేర్కొన్నారు. గత ఎనిమిది నెలలుగా జిల్లాలోని ప్రతి పోలింగ్ స్టేషన్ వారీగా ఎలక్ట్రోల్ ను పారదర్శకంగా రూపొందించడానికి కృషి చేశాం. ఇందుకు వారం వారం రాజకీయ పార్టీలతో మీటింగ్ పెట్టాం. వివిధ పార్టీలు ఇచ్చిన ప్రతి కంప్లైంట్ పైన పారదర్శకంగా తనిఖీలు చేసి పరిష్కరించడం జరిగింది. జంక్ క్యారెక్టర్ ఓటర్లు జీరో డోర్ నెంబర్ దాదాపు పదివేలు రావడం జరిగింది. వాటన్నిటిని ఇండివిజువల్ గా ఫామ్ 8 తీసుకొని సరిచేశాం. అదే కాకుండా ఓకే డోర్ నెంబర్ లో 10 కంటే ఎక్కువ ఓట్లు దాదాపు 35 వేలు వచ్చాయి. వాటిని కూడా వెరిఫై చేసి పరిష్కరించాం. 100 సంవత్సరాలు పైబడిన వారు 150 మంది ఉన్నారు. అందులో చనిపోయిన వారిని డిలీట్ చేసాం. తక్కువ వయస్సు ఉండి ఎక్కువ వయస్సు వేసిన వారిని కూడా వెరిఫై చేసి ఫార్మేట్ తీసుకుని తొలగించాం. అలాగే అనామిలీస్ ఓటర్లు డబల్ ఎంట్రీస్, సిమిలర్ ఫోటో ఓటర్లు దాదాపు 40వేలు డిలీట్ చేసాం. తొలగించిన వాటిని ఒకటికి రెండుసార్లు వెరిఫై చేసుకొని తొలగించడం జరిగింది. ప్రస్తుతం ముసాయిదా జాబితాను చాలా పారదర్శకంగా ఎలాంటి తప్పులు లేకుండా రూపొందించడం జరిగింది. జిల్లాలో ఎక్కడైనా వలస ఓటర్లు ఉంటే కొద్దిగా తేడా వస్తుంది అంతే తప్ప ముసాయిదా జాబితాను చాలా పటిష్టంగా రూపొందించడానికి కృషి చేశాం. ఈ ముసాయిదా జాబితాను జిల్లాలోని అన్ని నియోజ కవర్గాల తాసిల్దార్ కార్యాలయాలలో నేటి నుంచి ప్రదర్శించడం జరుగుతుంది. అలాగే ఆర్డీవో కార్యాలయం, కలెక్టరేట్లో కూడా ప్రదర్శించడం జరుగుతుంది. ముసాయిదా జాబితాను తనిఖీ చేసి ఏవైనా అభ్యంతరాలు ఉంటే 2023 డిసెంబర్ 9 లోగా లేదా ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చునని కలెక్టర్ తెలిపారు. బి ఎల్ వల వద్ద ఉన్న ముసాయిదా జాబితా ఓటర్ల లిస్టును తీసుకొని మీ బిఎల్ఏ ద్వారా ప్రతి ఒక్క ఓటును వెరిఫై చేయమని చెప్పాలని తెలిపారు. ముసాయిదా జాబితా చాలా ముఖ్యమైనది. ఇందులో ఏదైనా చేర్చడం లేదా తొలగించడం ఉంటే డిసెంబర్ 9 లోగా మరల దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. జిల్లాలో నవంబర్ 4, 5 తేదీలలో మరియు డిసెంబర్ 2, 3 తేదీలలో ఆయా పోలింగ్ స్టేషన్లో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తామన్నా రు. ప్రతి ఒక్కరూ పోలింగ్ బూత్ వారీగా తమ ఓటును తనిఖీ చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ ఆర్డీవోలు రంగ స్వామి, రామకృష్ణారెడ్డి, నియోజక వర్గ ఈఆర్వోలు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

విందులో పాల్గొన్న సుగవాసి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పరమ పవిత్ర మైన ఉమ్రా యాత్రకు వెళుతున్న బాషాని మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు మైనారిటీ నాయకులతో కలిసి వారు ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు. బాషాని కలిసి ఉమ్రా యాత్రకు పోవటం ఎంతో పుణ్య కార్యక్రమం,యాత్ర విజయవం తంగా క్షేమంగా వెళ్లి రావాలని అల్లాని ప్రార్థిస్తూ ప్రసాద్ బాబు గారు బాషా గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. మయానా ఇర్షాద్ ఖాన్, ఖాదర్ హుస్సేన్, మజర్, సుగవాసి శ్రీనివాసులు, లాయర్ సతీష్ రెడ్డి, నరసింహా రెడ్డి, జావిద్, మస్తాన్, బడిశెట్టి రవి,రెడ్డి బాబు, మన్నేరు రామాంజనేయులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

పేద విద్యార్థులకు ల్యాప్ ట్యాబ్ వితరణ

విశాలాంధ్ర -మదనపల్లి : వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి జన్మ దిన వేడుకలు పురస్కరించుకొని శనివారం పేద విద్యార్థులకు ల్యాప్ ట్యాబ్ మరి కొంతమంది చెవిటి వారికి హియరింగ్ ఎయిడ్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారికి అందించే దానాధర్మంలోనే మంచి ఉందని ప్రతి ఒక్కరూ ఇలాంటి వారిని గుర్తించి సేవే దృక్పథాన్ని జీవితంలో తీసుకోవాలని కోరారు.

ఈ క్రాప్ జాబితాను రైతులు సరిచూసుకోండి

విశాలాంధ్ర-రాయచోటి: రైతు భరోసా కేంద్రాలలో ఈ క్రాప్ జాబితాను ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీలత తెలిపారు శుక్రవారం మూటకట్ల రైతు భరోసా కేంద్రంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు రైతులు వారి రైతు భరోసా కేంద్రాలలో ఈ క్రాప్ జాబితా పరిశీలించుకుని తమ పేర్లు ఉన్నాయో లేవో చూసుకోవాలన్నారు జాబితాలో ఏమైనా పొర పాట్లు ఉంటే గ్రామ వ్యవసాయ అధికారులకు తెలియ జేయాలన్నారు ఈనెల 29 లోపు మార్పులు చేస్తున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిషోర్ నాయక్ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వాసుదేవ రెడ్డి కాకులపల్లి రమణారెడ్డి అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

టమోటా పంటను ధ్వంసం చేసిన అడవి పందులు

విశాలాంధ్ర-రామాపురం : ఆరుగాలం కష్టించి ప్రధాన పంటలను సాగు చేయలేని పరిస్థితులలో అడపాదడపా కూరగాయ పంటలు సాగు చేసి ఏదో కొంత సొమ్ము చేసుకున్నాం అనుకుంటే ప్రకృతి వైపరీత్యంతోపాటు ఉన్న టమోటా పంటను గురువారం రాత్రి అడవిపందులు నాశనం చేశాయని రైతు వంగిమల్ల భాస్కర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని నల్లగుట్ట పల్లి పంచాయతీ కర్ణపు వాండ్ల పల్లెకు చెందిన భాస్కర్ రెడ్డి అనే రైతు జాతీయ రహదారికి ప్రక్కగా పంట పొలంలో ఎకరా టమోటా పంట సాగు చేశారు బాగా కోతకొచ్చే సమయంలో అడవి పందులు ఉన్న ఫలంగా పంటపై పడి విచ్చలవిడిగా నాశనం చేశాయని రైతు వాపోయారు సుమారు 50,000 రూపాయలకు పైగా టమోటా సాగుకు ఖర్చు చేశానన్నారు కోతకు వచ్చే సమయంలో పంట పూర్తిగా అడవి పందుల పంట నాశనం చేశాయన్నారు.

ధూప, దీప, నైవేద్య సామాగ్రి వితరణ

విశాలాంధ్ర-గాలివీడు: రాబోయే కార్తీకమాసం లో మండలం లోని చిన్న ఆలయాలలో దీపోత్సవం నిర్వహించడానికి గాలివీడు ఆలయాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దూపదీప నైవేద్య సామాగ్రిని వితరణ చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం మండల స్థాయిలో కార్తీక మాసం ధూప దీప నైవేద్య వితరణ కార్యక్రమంలో భాగంగా గాలివీడు, నూలివీడు అరవీడు పంచాయతీలలో అవసరమైన చిన్న ఆలయాలకు ధూప,దీప నైవేద్య సామాగ్రి అందించారు. ఇప్పటికే 12 ఆలయాలకు పూజాసామాగ్రి కిట్లను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. పూజా సామాగ్రి అవసరం ఉన్న పూజారులు,గ్రామ ప్రజలు చారవాణి ద్వారా 6303536096 సంప్రదించాలని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సురేంద్ర కుమార్,వెంకటేష్,యద్దయ్య, ఈశ్వరయ్య,కిరణ్ కుమార్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాగలరాళ్ల ప్రతిష్ట

విశాలాంధ్ర-సుండుపల్లె : సుండుపల్లి మండల కేంద్రానికి సమీపంలోని బండ కాడ ఈడిగపల్లి వద్ద వెలసి ఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో నాగల రాళ్ల ప్రతిష్టా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సుండుపల్లె మండల కేంద్రంలోని గౌతమి క్లాత్ స్టోర్స్ నిర్వాహకులు రెడ్డి చర్ల నాగరాజు కళావతి కుటుంబ సభ్యులు తమ మొక్కు బడుల్లో భాగంగా ఉదయం పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం వేద పండితులు చంద్ర స్వామి ఆధ్వర్యంలో హెూమ పూజలు నిర్వహించారు. అనంతరం నాగుల రాళ్ళకు ప్రత్యేక పూజలు అభిషేకములు నిర్వహించి నాగలరాళ్ల ప్రతిష్ట కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం లు ఆలయ ధర్మకర్త అంజనేయులు ఆచారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ పూజా కార్యక్రమాలకు మండల కేంద్రం నుండి గాక చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని నాగల రాళ్ళకు పూజలు చేశారు భక్తులకు నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వాయిలడ్డులో పోలీసుల నాఖాబంది

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల పరిధిలోని మాచిరెడ్డిగారిపల్లి పంచాయతీలో వాయలోడులో శుక్రవారం ఉదయం నాకాబంది నిర్వహించారు ఈ సందర్భంగా వాడ వాడల ఇంటి పరిసరాలు ఉన్న ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి డిఎస్పి మహబూబ్ బాషా మాట్లాడుతూ గ్రామాలలో నాటు సారా పై ఉక్కు పాదం మోపుతామని కావున నాటు సారా జోలికి వెళ్లొద్దన్నారు అక్రమ ఎర్రచందనం రవాణాలో పాల్పడితే పిడి కేసులు పెట్టి జైలుకు పంపుతారని కావున ఎర్రచందనం జోలికి వెళ్లరాదని సూచించారు గ్రామాలలో అనుమానితులు ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి రూరల్ సీఐ తులసిరామ్ చుండుపల్లి ఎస్ఐ రామకృష్ణారెడ్డి సంబేపల్లి ఎస్సై తో పాటు వివిధ పోలీస్ స్టేషన్ల పోలీసులు పాల్గొన్నారు.

ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి :డిహెచ్‌పిఎస్

విశాలాంధ్ర -మదనపల్లి : దళితుల అభ్యున్నతి కోసం వివిధ దళిత పథకాలకు ప్రభుత్వ నిధుల కేటాయింపులు మరియు ఖర్చు చేసిన వివరాలు పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణం శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్ డిమాండ్ చేశారు. మదనపల్లి పట్టణంలో స్థానిక ఎస్టియు భవన్ లో డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు మంచాల హరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత, దళితుల అభివృద్ధికి సంబంధించిన 27 రకాల సంక్షేమ పథకాలను రద్దు చేయడం జరిగినీ రద్దు చేసిన పథకాలకు నిధులు కేటాయించాల్సి ఉండగా, ఆ స్థానంలో నవరత్నాలు పేరుతో నిధులు మళ్లించి,దళితే తురుల అభివృద్ధికి జగన్ ప్రభుత్వం సహకరిస్తున్నదని తెలిపారు. రద్దు చేసిన 27 పథకాలను పునరుద్ధరించాలని దళిత సంఘాలు ఆందోళన చేస్తే రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పందిస్తూ, దళితులను మోసగాళ్లుగాను బినామీలుగాను పేర్కొంటూ దళితులను కించపరచడం చేశారని అన్నారు. దళితులు పట్ల ప్రభుత్వ దుర్మార్గాలను తెలియ జేసే విధంగా ఆందోళనలకు దళిత హక్కుల పోరాట సమితి సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కోశాధికారి సుధాకర్, నాయకులు సోమశేఖర్, ఓబులేసు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సాధికార యాత్ర చేసే హక్కు వైసీపీకి లేదు: టీడీపీ

విశాలాంధ్ర -రాజంపేట: ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు క్షమాపణ చెప్పిన తర్వాతే వైసిపి సామాజిక సాధికార యాత్రకు రావాలని టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం తన కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నా ఎస్సీ ఎస్టీ బీసీ లంటూ పాట పాడే జగన్ వర్గాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన సబ్ ప్లాన్ నిధులు 1.20 లక్షల కోట్లు దారి మళ్లించడం వాస్తవం కాదని జగన్ మోహన్ రాజు ప్రశ్నించారు. అట్లాంటప్పుడు వైసిపి సామాజిక సాధికార యాత్ర ఎవరిని మోసం చేసేందుకు అని ఆయన ప్రశ్నించారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరుతో విదేశీ విద్య పథకం ప్రవేశపెడితే దానిని జగనన్న విదేశీ విద్య అని పేరు మాత్రం ఘోర తప్పిదమన్నారు ఇది తుగ్లక్ చర్య అని మండిపడ్డారు. రాజ్యాంగ నిర్మాత పేరు మార్చి పెట్టుకునే స్థాయి జగన్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. పరదాలు కట్టి పర్యటనకు వచ్చే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలు గుర్తుకు వచ్చారా అని జగన్మోహన్రాజు ఎద్దేవా చేశారు ఎన్నికల ముందు ప్రజల గుర్తుకు రావడం సంతోషంగా ఉందని విమర్శించారు బీసీల కష్టాలు ఇప్పుడైనా గుర్తుకొచ్చాయని బస్సు యాత్రలతో ప్రజల ముందుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీలను విభజించి పాలించే సిద్ధాంతాలతో విభేదాలు సృష్టించి పబ్బం గడుపుకునేందుకే కార్పొరేషన్లు గా మార్చి వైసీపీ నాయకులకు పదవులు పంచి బీసీలను వంచించారని మండిపడ్డారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ హయాంలో బీసీల అభ్యున్నతికి కేటాయించిన నిధులను, వైసిపి హయాంలో బీసీల కోసం మంజూరు చేసిన నిధులను బడ్జెట్లో పరిశీలిస్తే బీసీలపై జగన్కి ఎంత ప్రేమ ఉందో స్పష్టమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య,సర్పంచ్ కోటయ్య నాయుడు,మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, సిద్ధవటం మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్, సూర్యనారాయణ రాజు,తులసి నాగేంద్ర,రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపండి

విశాలాంధ్ర-పీలేరు: పాలస్తీనా ప్రజల పై ఇజ్రాయిల్ దురాక్రమణ, దాడుల కు నిరసనగా పీలేరు ముస్లిం మైనారిటీల జేఏసీ ఆధ్వర్యంలో జెండమాను నుండి గాంధీ సర్కిల్ (క్రాస్ రోడ్డు) వరకు శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించి నారు. నిరాశ్రయులైన ఇజ్రాయిల్ ను మానవతా దృక్పథంతో ఆశ్రయం ఇచ్చిన పాలస్తీయునుల పై ఇజ్రాయిల్ అవలంభిస్తున్న తీరును తప్పు పట్టారు. తదనంతరం పాలస్తీయునుల కొరకు దువా పాటించారు. ఈ కార్యక్రమంలో పీలేరు మసీదు ముత్తవల్లి లు, ఇమాములు, ముస్లిం యువత, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మాల మహానాడు సభ్యులు పాల్గొన్నారు.

ఆధునిక జీవితంలో ఎంబెడెడ్ సిస్టం కీలకం

విశాలాంధ్ర- మదనపల్లె: సమీపంలో మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, కళాశాల కు స్విట్జర్లాండ్ లోని హెచ్ ఈ ఐ జి వి డీ ఇన్స్టిట్యూషన్ లోని రీకాన్ఫిగరబుల్ ఎంబెడెడ్ డిజిటల్ సిస్టమ్స్ ఆర్ ఇ డి ఎస్ ఇన్స్టిట్యూట్ ప్రొఫెసర్ సెడ్రిక్ బోర్నాండ్ కళాశాలను సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు కళాశాలలో ఏర్పాటు చేసిన అధ్యాపకుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎంబెడెడ్ సిస్టం లో జరుగుతున్న పరిశోధనల గురుంచి వివరించడం మనకు ఎంబెడెడ్ సిస్టం నందు అనేక పరిశోధనలతో రోజు రోజు కు టెక్నాలజీ మెరుగుపడుతున్నదని, వీటి గురుంచి విద్యార్థులకు మనం ఎప్పటికి అప్పుడు అప్ డేట్ చేస్తూ ఉండాలని ఆయన అన్నారు. ప్రపంచం మరింత డిజిటల్గా, కనెక్ట్ చేయబడి, ఆటోమేటెడ్గా మారుతోంది అని, అయితే ఇది సాధ్యమయ్యేది ఎంబెడెడ్ సిస్టమ్స్ ద్వారా నే నని అన్నారు. ఆధునిక జీవితంలోని ప్రతి భాగంలో ఎంబెడెడ్ సిస్టమ్స్ కీలక పాత్ర పోషిస్తాయి అని అన్నారు. ఎంబెడెడ్ సిస్టమ్స్ మార్కెట్ రాబోయే కొద్ది సంవత్సరాలలో గణనీయంగా వృద్ధి చెందుతుందని విద్యార్థులకు వీటి గురుంచి తెలియజేయాలని ఆయన అన్నారు. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, డీన్ గౌతమ్ చక్రబర్తి, సీనియర్ మేనేజర్ విజయ లక్ష్మి పాల్గొన్నారు.

బాబు కోసం ఆగిన మరో గుండె

టీవీ చూస్తూ మరణించిన గుర్రం చిన్న రెడ్డమ్మ

విశాలాంధ్ర-గాలివీడు: వైసీపీ ప్రభుత్వం అన్యాయంగా, అక్రమంగా ఎలాంటి తప్పు లేకున్నా, బాబుపై కేసులు నమోదు చేసి వేధింపులకు గురిచేసి 40 రోజులకు పైగా జైల్లో ఉంచడంపై ఆవేదనతో బాబు గురించి టీవీ చూస్తూ ఒక గుండె ఆగింది. ఈ సంఘటన గాలివీడు మండలం చీమలచెరువు పల్లిపంచాయతీ గుర్రం వాండ్లపల్లెలో చోటు చేసుకున్నది. స్థానికులు కుటుంబ సభ్యులు కథనం మేరకు వివరాల్లోకి వెళితే చీమలచెరువు పల్లె పంచాయతీ గుర్రం వాండ్ల పల్లెకుచెందిన గుర్రం చిన్న బుజ్జి రెడ్డి భార్య గుర్రం చిన్న రెడ్డమ్మ (60)బుధవారం రాత్రి చంద్రబాబు గురించి టీవీలో వస్తున్న సంఘటనలను చూస్తూ ఆవేదనకు గురై గుండెపోటుతో మరణించినట్లు తెలిపారు. ఆమె కుటుంబం తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతూ వస్తున్నది. ఆమె కుమారుడు సురేంద్ర రెడ్డి ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ బూతు కమిటీ అధ్యక్షుడిగా పనిచేస్తున్నా రు. మృతురాలికి తెలుగుదేశం పార్టీ పైన, ఎన్టీ రామారావు పైన, చంద్రబాబు పైన, ఎనలేని అభిమానం కలదని తెలిపారు. చంద్రబాబును అరెస్టు చేసిన నాటి నుంచి ఆమె బాధపడుతూ చంద్రబాబు గురించి ఇతరులకు గొప్పగా చెప్పేదని తెలిపారు. బుధవారం రాత్రి చంద్రబాబు గురించి టీవీలో వస్తున్న సంఘటనలను చూస్తూ కుప్పకూలిపోయిందని వెంటనే ఆమెను కుటుంబ సభ్యులు రాయచోటికి తీసుకు వెళ్ళగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారని తెలిపారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు, రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్, ఆర్ రమేష్ కుమార్ రెడ్డి, మాజీ టీటీడీ బోర్డు సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబులు గురువారం ఆమె మృతదేహానికి ఘన నివాళులను అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. రెడ్డమ్మ చంద్రబాబు గురించి టీవీలో వస్తున్న సంఘటనలకు ఆవేశానికి గురై గుండెపోటుతో మరణించిందని ఈ విషయాన్ని పార్టీ అది స్థానం దృష్టికి తీసుకువెళ్లామని వారు తెలిపారు.

నేడు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- పీలేరు:వాల్మీకిపురం పట్టణం మదనపల్లె తిరుపతి జాతీయ రహదారిలో వెలసిన శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం సాయంత్రం శ్రీ సత్యనారాయణ వ్రతము, ఆంజనేయ స్వామి వారికి ఆకు పూజ ,సింధూర పూజ, సహస్ర వడ మాల సమర్పణ, అన్న ప్రసాద వితరణ ,జరుగునని ఆలయ నిర్వాహకులు తెలిపారు.భక్తులు చంద్రగ్రహణం సందర్భంగా సమయము ప్రకటించిన వేళలో హాజరు కావాలని షిరిడి సాయి సాలిగ్రామ తిరునారాయణ ధార్మిక సేవ ట్రస్ట్ ప్రతినిధులు కోరారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర -మదనపల్లి : నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ అధికారి సయ్యద్ హుస్సేన్ తెలియజేశారు. నేడు విజయ భారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూలు నందు పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్ సేతు ఆధ్వర్యంలో విధ్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ గతంలో చోరీలు దోపిడీలు జరిగేవని అయితే అవి ఎప్పుడో ఒకసారి జరిగేవని అయితే ఇప్పుడు ప్రతి నిముషం ఏదో ఒక చోట మనకు తెలియకుండానే మన డబ్బు సైబర్ క్రైమ్ ద్వారా చోరీ చెయ్యబడుతోందని అన్నారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్లు అందరికీ అత్యవసరంగా మారిపొయ్యాయని వాటిలో మనం ఉపయోగించే వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, టెలిగ్రామ్ తదితర అప్లికేషన్ల ద్వారా మన ద్వారా మన పూర్తి సమాచారం రాబట్టి మన సొమ్మును లూటీ చేస్తున్నారని మనం కనీస జాగ్రత్తలు తీసుకుంటే అటువంటి వారి బారినుండీ తప్పించుకోవచ్చని తెలియజేశారు. అవసరమైనంత వరకే సోషల్ మీడియాను ఉపయోగించు కోవాలని అనవసర లింకులకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ మహబూబ్ బాషా, ఎంఈఓ రాజగోపాల్, చల్లపల్లి నరసింహా రెడ్డి, రామ్మూర్తి, అజయ్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భాగ్యమ్మ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిపి

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిఇ అరవపల్లె లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ నగర్ నందు నివసిస్తున్న మండల ఆటో యూనియన్ అధ్యక్షులు దారా భాస్కర్ తల్లి అయిన దారా భాగ్యమ్మ గురువారం మరణించగా, మండల ఎంపిపి మేడా విజయ భాస్కర రెడ్డి శుక్రవారం ఆమె నివాసానికి విచ్చేసి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం ద్వారా రావలసిన చెల్లింపులను వెంటనే మంజూరు చేయించి కుటుంబ సభ్యులను ఆదుకుంటామని హామీ యివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ ఖలీమ్, వైఎస్సార్ సిపి అధ్యక్షులు నాగేంద్ర, పునగాని గుణా యాదవ్, ఆడపూరు సర్పంచ్ భాస్కర్, నరసింహ, సోమిశెట్టి ప్రభాకర్, నాగ సుబ్బయ్య, వైఎస్సార్సిపి కార్యకర్తలు, కుటుంబ సభ్యులు విజయ్, మేరీ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తుకు బానిస కావద్దు

విశాలాంధ్ర-పీలేరు: యువత మత్తుకు బానిసకా వద్దని పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ. వై. గురుప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు ఎస్ఈబి అడిషనల్ ఎస్ పీ డాక్టర్ రాజ్ కమల్ ఆదేశాల మేరకు మత్తు పదార్థాల గురించి పీలేరు లోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజి నందు అవగాహన కార్యక్రమము నిర్వ హించడం జరిగిందని అన్నారు. మత్తు పదార్థాలు వాటి వల్ల కలిగే నష్టాలు, కేసులు, శిక్షల గురించి తెలియ చేయడం జరిగి అదే విధంగా పీలేరు ఎస్ఈబి స్టేషన్ పరిధిలో ఎక్కడైనా గంజాయి, నాటు సారాయి లాంటి మత్తు పదార్థాలు అమ్మడం తాగడం రవాణా చేయడం లాంటి అసాంఘిక కార్యక్రమాలు చెబడితే కఠిన శిక్షలువిదించబడునని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పీలేరు ఎస్ఈబి సీఐ వై . గురుప్రసాద్, ఎస్ ఐ.లక్ష్మి నరసయ్య సిబ్బంది మరియు శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ కె.నాగార్జున రెడ్డి, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వాల్మీకిపురంలో గౌసేపాక్ వారి ఆసారే షరీఫ్

విశాలాంధ్ర-పీలేరు:- వాల్మీకిపురం పట్టణంలో గత 11 రోజులుగా గౌసే పాక్ మహబూ బె సుబహాని వారి పేరిట పీర్ల చావిడి యందు భయన్ జీవిత చరిత్ర వల్లించడం జరిగింది గురువారం రాత్రి గంధం మెరవని నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం నాయక వీధి, హాసన్ ఖాన్ వీధి యందు అన్నదానం కార్యక్రమం నిర్వహించి రాత్రి ఆసారే షరీఫ్ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పరిధిలో ఎక్కడైనా గంజాయి, నాటు సారాయి లాంటి మత్తు పదార్థాలు అమ్మడం తాగడం రవాణా చేయడం లాంటి అసాంఘిక కార్యక్రమాలు చెబడితే కటిన శిక్షలు విదించబడును అని తెలియ చేయడం అయినది. ఈ కార్యక్రమంలో పీలేరు గురుప్రసాద్, లక్ష్మి నరసయ్య వారి సిబ్బంది , శ్రీచైతన్య జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ నాగార్జున రెడ్డి సిబ్బంది,పాల్గొన్నారు.

చంద్రబాబు ఆరోగ్యం కోసం ప్రార్థనలు

విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షుడు బాబు నాయుడు ఆరోగ్యం బాగుండాలని అదేవిధంగా ఆయనపై మోపిన అక్రమ కేసుల్లో నిర్దోషిగా విడుదల కావాలని వాల్మీకిపురం పట్టణంలోని ఇబ్రహీంఖాద్రి దర్గాలో తెదేపా నాయకులు ప్రార్థనలు చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మల్లిగట్ల వెంకటరమణ, రాజంపేట నియోజకవర్గం ఆర్గనైజర్ రాజేంద్ర చారి ,మండల పార్టీ ఉపాధ్యక్షుడు రామకృష్ణ, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షు లు సయ్యద్ బాషా, మండల మైనార్టీ అధ్యక్షుడు ముయ్యద్దీన్ అలీ ఖాన్, మైనార్టీ నాయకులు కువైట్ సయ్యద్ భాష, యూసఫ్ ,సాదిక్, కమల్ భాష పార్టీ, కోసూరి చంద్రమౌళి ,పివి నారాయణ, గాంధీపేట రెడ్డి రామ్, ఆనంద, షంషీద్ పాల్గొన్నారు.

జిల్లాను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించాలి

విశాలాంధ్ర -మదనపల్లి : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రాష్ట్ర సమితి పిలుపు మేరకు అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం కోళ్ల బైలు పంచాయతీ సచివాలయం వన్ లో నేడు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మదనపల్లి నియోజకవర్గ సమితి అధ్యక్షుడు జి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప పాల్గొని మాట్లాడుతూ జిల్లాను కరువు జిల్లాగా తక్షణమే అంచినవేసి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలన్నారు రాష్ట్రవ్యాప్తంగా అతివృష్టి కారణంగా ఈ సంవత్సరం తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి ముఖ్యంగా రాయలసీమ తో పాటు ప్రకాశం ఉత్తరాంధ్ర జిల్లాలలో అత్యంత దారుణంగా కరువు ఛాయలు ఏర్పడ్డాయి డౌన్ టు ఎర్త్ సమస్త విశ్లేషణ ప్రకారం ఆంధ్రప్రదేశ్ కోస్తా తీరం వెంబడి ఉన్న జిల్లాలలో కూడా తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయని విశ్లేషణ తు కరువు నుండి పేదలను వ్యవసాయ కూలీలను రైతులు విముక్తి చేసి వలసలను ఆపడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని అయన ఈ ప్రభుత్వాలకు పేదలు అంటే లెక్క లేదని ఆయన వాపోయారు. వ్యవసాయ కూలీలు పేదల కుటుంబాలకు నెలకు పదివేల రూపాయలు కరువు పెన్షన్ తో పాటు నెల నెల 35 కేజీల బియ్యం ఇతర నిత్యవసర వస్తువులు ఉచితంగా ఇవ్వాలి పేద విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలి పేదల ఇళ్లకు వస్తున్న కరెంట్ బిల్లును బకాయిలను రద్దు చేయాలి రైతులు వేసిన పంటలకు అనుగుణంగా పంట నష్ట పరిహారం ఇవ్వాలి అన్ని రకాల బ్యాంకులు రుణాలు రద్దు చేయాలి తిరిగి కొత్త అప్పులు ఇవ్వాలి పశువులకు మేత నీరు ఉచితంగా అందించాలి కరువు వలసల నుండి రక్షించుకోవడానికి గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనులను తక్షణమే ప్రారంభించాలి కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి అందుకు తగిన ప్రణాళికలు రూపొందించాలి ఉపాధి హామీలు 200 రోజులు పని దినాలు రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అనంతరం సచివాలయంలోని విఆర్ఓ కు సమస్యలు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మదనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు జి చంద్రశేఖర్ నాయకులు రామకృష్ణ గంగిరెడ్డి బాలు నాయక్ కుమార్ అమ్ము బువ్వమ్మ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి) 104 వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయ వంతం చేయాలని ఎపిఎండిసి ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ పోకూరు మురళి పిలుపునిచ్చారు. శుక్రవారం మంగంపేట ఎఐటియుసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు చేసి సాధించిన ఘనత ఎఐటియుసి కే దక్కిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలన్నారు.అసంఘటిత కార్మికుల కోసం పోరాటం చేసి కార్మిక చట్టాలను రూపొందించడంలో ఎఐటియుసి యూనియన్ కీలక పాత్ర పోషించిందన్నారు. పోరాటాలు చేసి ఎఐటియుసి భారతదేశంలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ప్రభుత్వ కంపెనీలను, ప్యాక్టరీలను ప్రైవేటు పరం కాకుండా ఎఐటియుసి యూనియన్ నాయకులు ప్రాణ త్యాగం చేసి కాపాడుకున్నారన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రయివేట్ పరం చేస్తే సహించం అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వడ్డి లక్ష్మీనారాయణ, జి దినేష్, బి హరి, ఎస్ నాగార్జున, తుమ్మల వినోద్, ఎన్ మణికంత, తుమ్మల కృష్ణ చైతన్య, ఎం నాగార్జున, ఎస్ సలీం, జి భాను ప్రకాష్, జి మణికంత, పి సురేష్ బాబు, సిహెచ్ అశోక్, మహేశ్వర్ రెడ్డి, నాగశంకర్, బి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

టపాసులు దుకాణాల ఏర్పాట స్థలాన్ని పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-పీలేరు:-పీలేరు పట్టణంలో టపాసులు విక్రయ దుకాణాలను ఏర్పాటు చేస్తున్న స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణం, బొడుమల్లువారిపల్లి సమీపంలోని జాతీయ రహదారి ప్రక్కన స్థలాన్ని రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక దళం, విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా పీలేరు అర్బన్ సీఐ. మోహన్ రెడ్డి మాట్లాడుతూ పీలేరు పట్టణంలో టపాకాయల విక్రయానికి 16 దుకాణాలకు అనుమతి ఇచ్చామని అన్నారు.స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో 14 దుకాణాలకు, బొడుమల్లువారిపల్లి సమీపంలోని జాతీయ రహదారి ప్రక్కన 2 దుకాణాలకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. టపాసులు దుకాణా దారులతో మాట్లాడుతూ టపాసులు వ్యాపారస్తులు దుకాణానికి దుకాణానికి మధ్య మూడు మీటర్ల దూరం ఉండాలని, దుకాణాలన్నీ 'ఎల్' ఆకారములో ఉండాలని, అగ్నిమాపక, విద్యుత్ శాఖకు సంబంధించి అన్ని జాగ్రత్తలకు కచ్చితంగా పాటించి దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఎవ్వరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా మంచి వాతావరణంలో పండుగ జరుపుకోవాలని అన్నారు. పీలేరు అగ్నిమాపక దళ అధికారి షేక్ మస్తాన్ మాట్లాడుతూ ప్రతి దుకాణ యజమాని ముందస్తు జాగ్రత్తగా 200 లీటర్ల సామర్థ్యం గల రెండు డ్రమ్ములు, ఇసుక 10 బకెట్లు, 2 ఫైర్ ఎక్టింగ్ గిషర్లు తయారుగా ఉంచుకోవాలని అన్నారు. విద్యుత్ వైర్లు దుకాణానికి పై భాగంలో వచ్చేలా చూడాలని, టపాసులు కొనుగోలుదారులకు వాహన పార్కింగ్ స్థలము దుకాణాలకు దూరంగా ఏర్పాటు చేయాలని అన్నారు. పై కార్యక్రమంలో పీలేరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.మోహన్ రెడ్డి, తాహసిల్దార్ కే.ధనుంజయులు,విద్యుత్ శాఖ ఏఈ పురుషోత్తం, రాజంపేట ఎంపీ పి.ఆర్.ఓ ఉదయ్ కుమార్, కాగితి ఆనంద్, బుక్ షాప్ సంజీవయ్య, వి.ఆర్.ఓ లు సి.యర్రయ్య, డి.వెంకటరమణ,శిల్ప,కవిత,సర్వేయర్ రెడ్డెప్ప,పిసి కే.విజయకుమార్, టపాసుల దుకాణాల విక్రయ దారులు తదితరులు పాల్గొన్నారు.

38వ డివిజన్లో 50 కుటుంబాలు టిడిపి పార్టీలో చేరిక

పార్టీలో చేరిన వారి కుటుంబాలకు పార్టీ అండగా నిలబడుతుంది

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 38 వ డివిజన్లో 50 కుటుంబాలు టీడీపీలో సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మీరెడ్డి కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ అమీర్ బాబు, మన్మోహన్ రెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ముందుగా అల్మాస్ పేట సర్కిల్ నుండి విస్తృతంగా పర్యటన చేస్తూ ప్రజలందరికీ చంద్రబాబు నాయుడు పైన పెట్టిన అక్రమ కేసుల మరియు అరెస్ట్ పైన, బాబు సూరిటి - భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ వారు మాట్లాడుతూ మన ప్రియతమ నాయకులు నారా చంద్రబాబు నాయుడు ను అక్రమంగా, అన్యాయంగా ఎటువంటి ఆధారాలు లేకపోయినా ఎఫ్ఐఆర్లో ఆయన పేరు లేకపోయినా ఎన్నో కుట్రలు పొంది ఆయనను అనవసరంగా జైల్లో నిర్బంధించి ఆయన ఆరోగ్యాన్ని దెబ్బతీసే విధంగా మరియు ఆయన మానసికంగా శారీరకంగా కుంగి కుషించి పోయేలా ఆయనను గత 50 రోజుల నుండి రాజమండ్రి సెంట్రల్ జైల్లో నిర్బంధించడం జరిగినది. ఆయన ఆరోగ్యం రాను రాను చాలా ఇబ్బందికరంగా మారుతుంది అని వారి కుటుంబ సభ్యులు చెప్పిన వినకుండా ఆయనకు మెరుగైన వైద్యం అవసరం అని చెప్పి డాక్టర్లు చెబుతున్నా ఈ వైసిపి గవర్నమెంట్ దాన్ని పట్టించుకోకుండా ఆయనను జైల్లోనే హతమార్చే విధంగా కుట్రలు పొందుతున్నారు అని చెప్పి ఏది ఏమైనా మా నాయకుడు పైన ఎన్ని కేసులు పెట్టినా ఎన్ని ఇబ్బందులు పెట్టినా అతి త్వరలోనే ఆయన ఈ కేసులన్నిటిని జయించుకొని కడిగిన ముత్యము వలె బయటికి తిరిగి వస్తానని చెప్పి తెలియజేయడం జరిగినది. . ఈ కార్యక్రమంలో కడప జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, కడప నగర ఉపాధ్యక్షులు మరియు ప్రముఖ న్యాయవాది లింగాల శంకర్ రెడ్డి, 38 వ డివిజన్ ఇంచార్జ్ ఆదిల్, మాజీ కార్పొరేటర్ జాకీర్, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, మాజీ వార్డు నెంబర్ జయరాం రెడ్డి, పాలకొండ స్వామి మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి, మాజీ ఎంపి టీ సి పిచ్చయ్య, మాజీ ఎంపీటీసీ బాబా ఫక్రుద్దీన్, పల్లె సుధాకర్ రెడ్డి, కొండయపల్లి ఇప్పర్ల నాగేంద్ర నాయుడు , 6 వ డివిజన్ సీనియర్ నాయకులు మామిళ్ళ శివ, ఉక్కయ్య పల్లె రాజన్న యాదవ్, రవిశంకర్ యాదవ్ , నీటి సంఘం మాజీ అధ్యక్షులు ఐవారయ్య యాదవ్ , మురళి యాదవ్ , రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కో వేలకుంట్ల శ్రీనివాసులు, మహిళా నాయకురాలు మాజీ నగర మహిళా అధ్యక్షురాలు చిప్పగిరి మీనాక్షి , అరుణ, బీదోళ్ళస్వర్ణలత, తాటి గిరి నిర్మల, 47 వ డివిజన్ సీనియర్ నాయకులు వీరభద్రయ్య, భవన కార్మిక నాయకుడు వెంకటయ్య, రాయల్ కరిముల్లా, 39వ డివిజన్ ప్రధాన కార్యదర్శి గౌస్ పీర్, మాజీ కౌన్సిలర్ టైలర్ శీను, పుట్లం పల్లె మాజీ ఎంపీటీసీ కుమారుడు మురళీమోహన్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఏలియా, తెలుగు యువత యువ నాయకుడు సురేష్, బచ్చంపల్లె చెన్నారెడ్డి, బచ్చంపల్లె లక్ష్మి రెడ్డి, భువన నిర్మాణ కార్మిక అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి, జన్మభూమి కమిటీ మాజీ నెంబర్ జాకీర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బాబా,38వ డివిజన్లోని ముస్లిం మైనార్టీ నాయకులు ఎజాస్, గౌస్ పీరు, మహమ్మద్ అలీ, సోహెల్ ,వసీం, జాకీర్ భాష, అయాజ్ భాష, మహమ్మద్, గౌస్ సాహెబ్, షబ్బీర్, అబ్దుల్లా, గౌస్ రహమతుల్లా, మహమ్మద్ షరీఫ్, షేక్ మస్తాన్ వల్లి, షేక్ కరీముల్లా పటాన్ నజీర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరిన కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రవి ,లచ్చుమయ్య, చిన్న అంకమ్మ, లక్ష్మి, తిరుపాలమ్మ, శివ, నాగేంద్ర, అంజలి, అక్కమ్మ, అంజమ్మ, సుబ్బమ్మ, విజయశాంతి, రామాంజనేయులు, జంగయ్య, గంగయ్య, మంగమ్మ, అంకయ్య, తిరుపాలు, అనసూయమ్మ, బసవయ్య, రాముడు, ప్రసాదు, వెంకటరమణ, మల్లి, శీను, శివమ్మ, శివయ్య, రాజమ్మ, రాజ్యలక్ష్మి, రాజ్యలక్ష్మి, నర్సమ్మ, పార్వతమ్మ, తదితరులు టీడీపీలో చేరారు.టీడీపీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కడప నగర నాయకులు, డివిజన్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జిలు,టీడీపీ కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించాలి

విశాలాంధ్ర- రాయచోటి: చిన్ననాటి నుండి విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందిం చాలని జన విజ్ఞాన వేదిక జిల్లా యూత్ కన్వీనర్ వినయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలలో విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనేటట్లు వారిని ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని 8,9,10 తరగతుల విద్యార్థులకు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించి వారిలో సృజనాత్మక ఆలోచన దృక్పథాన్ని పెంపొందించాలన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో నవంబర్ 10న, మండల స్థాయిలో నవంబర్ 30న, జిల్లా స్థాయిలో డిసెంబర్ 17న ,రాష్ట్రస్థాయిలో జనవరి 27 ,28వ తేదీలలో చెకుముకి సైన్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలో సైన్స్, గణితం , జనరల్ నాలెడ్జ్ కు సంబంధించిన 40 ప్రశ్నలు ఉంటాయని తెలిపారు. ఈ పరీక్ష పిల్లల్లో సైన్స్ పట్ల అభిరుచిని పెంపొందిస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు శంకరయ్య, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక నాయకులు హేమంత్, జిల్లా ట్రెజరర్ పూజారి రామయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కరువును ఎదుర్కొనే సామర్థ్యం ప్రభుత్వానికి లేదు

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రాయలసీమలో తలెత్తుతున్న కరువును ఎదుర్కొనే సామర్థ్యం వైకాపా ప్రభుత్వానికి ఏమాత్రం లేదని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి తేల్చి చెప్పారు. ద్వారకా నగర్‌లోని ఆయన నివాసంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్రాగునీటికి, సాగునీటికి సమస్య మొదలైన, వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ ఇంతవరకు లేదని, అధికారుల తీరును ఎత్తి చూపారు. తెలుగుదేశం పార్టీ పాలనలో కరువును ఎదుర్కొనేందుకు సమీక్ష సమావేశం నిర్వహించి కరువు నివారణపై దృష్టి సారించే వారమని ఆయన గుర్తు చేశారు. కరువు పరిస్థితులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు తెలియపరిచే ప్రజా ప్రతినిధులు లేకపోవడం దౌర్భాగ్యం అన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబును జైలు నుండి బయటకు రాకుండా ఉంచేందుకు, ఈ ప్రభుత్వం వద్ద నిధులు పుష్కలంగా ఉన్నాయని, కరువు నివారణకు మాత్రం నిధులు ఉండవని చెప్పారు. కరువు నివారణ చర్యలు చేపట్టి, సీమ రైతాంగాన్ని ఆదుకోవాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళనకు సిద్ధమవుతామని ఆయన వైకాపా ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సమక్షేమ అభివృద్ధి పథకాలను దుర్వినియోగం కాకుండా సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష కోరారు. శుక్రవారం చిట్వేల్ మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో ప్రాంగణంలో జరిగిన జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. నాడునేడు పనులను తనిఖీ చేశారు. పనులను పూర్తి చేయడంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వృద్ధ మహిళలు పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కిందిస్థాయి సిబ్బందిని ఆదేశించారు. పనుల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాలు అమలు చేయడంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు.ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో పని చేసిన జన్మభూమి కమిటీలు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం చేశాయని విమర్శించారు. అధికారులకు అప్పజెప్పిన పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో సిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి, రాజంపేట ఆర్డిఓ రామకృష్ణారెడ్డి, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎల్ వి మోహన్ రెడ్డి, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ మలిశెట్టి వెంకటరమణ, తాసిల్దారు శిరీష, ఎంపిడిఓ ఎన్ శివరామిరెడ్డి, సర్పంచి మహేశ్వర్ రెడ్డి, లింగం లక్ష్మీకర్, జిల్లా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అన్నమయ్య జిల్లాలో..చమర్తి వ్యూహాత్మక ఎజెండా.!

2024 ఎన్నికల్లో టిడిపి గెలిపే లక్ష్యం

అన్ని వర్గాల ప్రజలను ఆకర్షించేందుకు వ్యూహాత్మకంగా అడుగులు

విశాలాంధ్ర -రాజంపేట: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యాన, పార్టీకి గ్రామస్థాయి నుంచి మూల స్తంభాలుగా ఉన్న ప్రజాప్రతినిధులను రానున్న ఎన్నికల యుద్ధానికి సంసిద్ధం చేసేందుకు అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు వ్యూహాత్మక ఎజెండాతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇటీవల మంగళగిరి తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో జాతీయ కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చేన్నాయుడు ఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్జిలతో, నియోజకవర్గాల ఇన్చార్జీలతో విస్తృత సాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం గ్రాండ్ సక్సెస్ కావడంతో టిడిపి శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ప్రధానంగా రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు అధికార పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే ఎజెండాతో ముందుకు సాగుతున్నారు. అంతేకాకుండా ప్రధానంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ప్రత్యేక కార్యచరణను రూపొందిస్తున్నారు. నిజం గెలవాలి పేరుతో చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన బస్సు యాత్ర అన్ని వర్గాల నుంచి అనూహ్యమైన స్పందన వస్తుందన్నారు.

చమర్తి వ్యూహాత్మక ఎజెండా:

అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన ప్రముఖ విద్యావేత్త చమర్తి జగన్మోహన్ రాజు అన్నమయ్య జిల్లాలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు క్షేత్రస్థాయిలో ఎజెండాతో ముందుకు సాగుతున్నారు. ఏడు నియోజకవర్గాలలో ఉన్నటువంటి టిడిపి ఇన్చార్జిలతో, ముఖ్య నేతలను, కార్యకర్తలను కలిసి పార్టీని సంస్థాగతగా పార్టీని బలోపేతం చేస్తున్నారు. ఒకవైపు చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజల్లోకి ఒక ఆయుధంగా ప్రజల్లోకి తీసుకు వెళు తూ మరోవైపు అధికార పార్టీ అరాచక పాలన గురించి ప్రజలకు తెలియజేసి వారిలో జాగృతిని పెంపొందిస్తున్నారు.

2024 ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యం:

రానున్న 2024 ఎన్నికల్లో అన్నమయ్య జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేసే విధంగా సూచనలు సలహాలు ఇస్తామన్నారు. నియోజకవర్గాలలో ఉన్నటువంటి వర్గ బేధాలను పక్కనపెట్టి అధిష్టానం నిర్ణయం మేరకు విజయమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. బరిలో నిలిచే అభ్యర్థులు ఎవరైనా అధిష్టానం నిర్ణయమే శిరోధార్యంగా కలిసి పని చేయడమే లక్ష్యమన్నారు.

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో

ఆహారం - ఆరోగ్యం అంశంపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నాడు ఆహారం- ఆరోగ్యం అనే అంశంపై విద్యార్థినీ విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా ఈశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు ఆరోగ్యం పై మనం తీసుకునే జాగ్రత్తలే రాబోయే రోజుల్లో మనం సంతోషంగా జీవించేందుకు అవకాశం ఉంటుందని, దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించడం మన చేతుల్లోనే ఉందని తెలియజేశారు. నేడు మారిన జీవనశైలి , ఆహారపు అలవాట్లు చాలామంది ఆరోగ్యం పై ప్రభావం చూపుతున్నాయని అభిప్రాయపడ్డారు. కావున మనము తీసుకునే రోజువారి ఆహారంలో విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లు కార్బోహైడ్రేట్లు ,క్యాల్షియం, మరియు మెగ్నీషియం అధికంగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలని తెలియజేశారు. ఫాస్ట్ ఫుడ్ ,జంక్ ఫుడ్ ,శీతల పానీయాల వాడకం, ప్యాకింగ్ ఫుడ్ వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. రోజుకు ఎనిమిది నుంచి తొమ్మిది గ్లాసులు నీరు తాగాలని, నీటి శాతం మరియు పీచు పదార్థం ఎక్కువగా ఉన్న ఆహారాలను వినియోగించాలని తెలియజేశారు. క్రమం తప్పకుండా వ్యాయామం వాకింగ్ చేయాలని తెలియజేశారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ధూమపానం మద్యపానానికి దూరంగా ఉండాలని, ఆకుకూరలు చిరుధాన్యాల వినియోగం వలన శరీర ఇమ్యూనిటీని పెంచుకొని, రక్తపోటు ,మధుమేహం, రక్తహీనత,క్యాన్సర్, గుండె జబ్బుల వంటి వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కావున సరైన పౌష్టిక ఆహారం తీసుకుని, , సరైన జీవన ప్రమాణాలతో , జీవిత కాలాన్ని పెంచుకొని, సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రహదారుల భద్రతకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి:జెసి

జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశంలో జేసీ జి.గణేష్ కుమార్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రహదారుల భద్రత కోసం అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా జేసీ జి.గణేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో జేసీ జి.గణేష్ కుమార్ అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేసీ గణేష్ కుమార్ మాట్లాడుతూ.. అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందన్నారు. జనాభాతో పాటు వాహనాల వినియోగం కూడా పెరుగుతున్న నేపథ్యంలో.. రవాణా శాఖ, అనుబంధ శాఖల అధికారులు రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇటీవలి కాలంలో కడప-నెల్లూరు ప్రధాన రహదారిలో చోటు చేసుకున్న భారీ రోడ్డు ప్రమాదం పలు కుటుంబాల్లో విషాదాన్ని నింపిందని ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలను తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా వున్న పోలీస్ మరియు ఇంజనీరింగ్ అధికారులని ఆదేశించారు. ముఖ్యంగా స్కూల్స్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే ప్రతి పెట్రోల్ బ్యాంకులు, కమర్షియల్ కాంప్లెక్స్ ల వద్ద సిసి కెమేరా లను ఏర్పాటు చర్యలు తీసుకోవాలని, అలాగే.. మలుపుల వద్ద బ్యారికేడ్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలను పొందుపరచాలన్నారు. బ్లాక్ స్పాట్స్ ను గుర్తించడం, లాంగ్ డ్రైవ్ లో వచ్చే డ్రైవర్లకు అక్కడక్కడా రెస్ట్ ఏరియాలు, రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ శాఖల వారీగా వారి సంభందిత రహదారులపై తాజాగా జరిగిన ప్రమాదాలను విశ్లేషించి, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతా సమన్వయ కమిటీ మెంబర్ కన్వీనర్, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ మీరా ప్రసాద్, ఆర్ అండ్ బి ఎస్.ఇ. మహేశ్వర్ రెడ్డి, ఆర్ అండ్ బి (ఎన్ హెచ్ డివిజన్)ఈఈ విజయ్ భాస్కర్ రెడ్డి, డి.ఎం.హెచ్.ఓ డా. నాగరాజు, రిమ్స్ సూపరింటెండెంట్ డా. రమాదేవి పాల్గొన్నారు.

29న టిడిపి విస్తృతస్థాయి సమావేశం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో ఈనెల 29 న సాయంత్రం నాలుగు గంటలకు కడప నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. ద్వారకా నగర్ లోని ఆమె నివాసంలో శు క్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు సమావేశానికి తప్పక హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, నగర అధ్యక్షుడు శివ కొండారెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంపీ సురేష్, నగర ప్రధాన కార్యదర్శి జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లాస్థాయి పాఠశాల విద్యాశాఖ, ఎస్సీఈఆర్టీ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం డైట్ కళాశాల, రాయచోటి నందు జానపద నృత్య ప్రదర్శన , రోల్ ప్లే (పాత్ర పోషణ) పోటీలలోమోట కట్ల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటి రాష్ట్ర పోటీలకు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు తెలిపారు ఉమ్మడి కడప జిల్లాలోని వివిధ ప్రభుత్వపాఠశాలల్లో (ప్రభుత్వ, జిల్లా పరిషత్ , ఆదర్శ , ఎయిడెడ్, గురుకుల, కేజీబీవీ లలో 8 మరియు 9 వ తరగతి చదివే విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. సంబే పల్లి మండలం, మోటకట్ల జిల్లా పరిషత్ హై స్కూల్ లో 9 వ తరగతి కి చెందిన గిరీష్, యశ్వంత్, ఖాదర్ బాషా, గోరీప్రియ మరియు నందిని లు "ఇంటర్నెట్, గాడ్జెట్లు మరియు మీడియా" థీమ్ తో ప్రదర్శించిన రోల్ ప్లే (పాత్రపోషణ) పలువురిని అకట్టుకొని మొదటి బహుమతి సాధించారు ?1500 నగదు బహుమతి పొంది నట్లు తెలిపారు దీంతో స్టేట్ లెవెల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఇదే పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న హర్షిత, మల్లిక, శర్వాణి మరియు సాయి కుమార్ లు "పర్యావరణ పరిరక్షణ" థీమ్ తో ప్రదర్శించిన జానపద నృత్యం కు మూడవ నగదు బహుమతి గెలుపొందినట్లు తెలియజేశారు ?600 నగదు బహుమతి పొందడం హర్షణీయం అంటూ పాఠశాల సిబ్బంది తెలియజేశారు పోటీలో ప్రతిభ చూపిన విద్యార్థులను గైడ్ టీచర్ పద్మావతినీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

టేబుల్ టెన్నిస్ పోటీలకు అన్నమాచార్య విద్యార్థి

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : స్థానిక చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి సౌత్ జోన్ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయ టేబుల్ టెన్నిస్ పోటీలకు మా అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈ ఈ ఈ ఫైనల్ ఇయర్ చదువుతున్న మోహన్ అనే విద్యార్థి మరియు కంప్యూటర్ సైన్స్ విభాగంలో మొదటి సంవత్సరం చదువుతున్న ఏ ప్రైయిమ్ అనే విద్యార్థి ఎంపికైనట్లు వారు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు కళాశాల ప్రిన్సిపల్‌తో పాటు ఫిజికల్ డైరెక్టర్ రాజేష్ మరియు అన్ని విభాగాధిపతుల అధ్యాపకులు అభినందించారు.

పాఠశాలకు మ్యూజికల్ డెక్కు వితరణ

విశాలాంధ్ర-కాశినాయన : కాశి నాయన మండలంలోని మూలపల్లి ప్రాథమిక పాఠశాలకు ఇండియన్ రైల్వే ఉద్యోగి వెంకటరమణ మ్యూజికల్ డెక్కు, స్పీకర్ను వితరణగా అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ఆచారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన శిష్యుడైన వెంకటరమణ తన వివాహ సందర్భంగా మూలపల్లి ప్రాథమిక పాఠశాలకు 5వేల రూపాయలు విలువచేసే మ్యూజికల్ డెక్కు, స్పీకరు అందజేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు వెంకటరమణకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలకు విలువైన వస్తువులు వితరణ చేయడంపై రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్, తెలుగు పండిట్ జ్యోతి మహేష్ కుమార్ హర్షం వ్యక్తంచేశారు.

రామ్ కో సిమెంట్ వారి తాపి మేస్త్రీలకు శిక్షణ

విశాలాంధ్ర-సుండుపల్లి: అన్నమయ్య జిల్లా సుండుపల్లి రామ్ కో సిమెంట్ వారు ఇంటి నికి నిర్మాణం లో అందులలో కాంక్రీట్ దే స్పెషల్ కో రకమైన సిమెంట్ ఉందని, ఉందని దాని వల్ల బిట్టింగ్ కి పగుళ్ళు రాకుండా ఉంటుందని అత్యధిక మృగ ఉంటుదని మరియు లీకెజ్ పాండ్లమ్స్ రాకుంటే ఉంటుదని తెలిపారు. పూత పని లో కూడా స్పెషల్ సమెంట్ రామ్ కో సూపర్ ప్లాస్టర్ 2549 బ్యాగ్ ఉందని అది పగుళ్ళు రాకుంటే మరియు పినాసింగ్ బాగ వస్తుందని దాని వల్ల పెయింట్ కర్చు కూడ తగ్గుతుందని రామ్ కో సిమెంట్ కంపెనీ టెక్నికల్ ఇంజనీర్ రామ్ ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలోరామ్ కో సిమెంట్ డీలర్ శ్రీనిధి పదస్సీస్ గంగరాజు మరియు) సేక్స్ ఆపిసర్ రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాగల రాళ్ల ప్రతిష్ట

విశాలాంధ్ర-సుండుపల్లె : సుండుపల్లి మండల కేంద్రానికి సమీపంలోని బండ కాడ ఈడి గపల్లి వద్ద వెలసి ఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో నాగల రాళ్ల ప్రతిష్టా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సుండుపల్లె మండల కేంద్రంలోని గౌతమి క్లాత్ స్టోర్స్ నిర్వాహకులు రెడ్డి చర్ల నాగరాజు కళావతి కుటుంబ సభ్యులు తమ మొక్కు బడుల్లో భాగంగా ఉదయం పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం వేద పండితులు చంద్ర స్వామి ఆధ్వర్యంలో హెూమ పూజలు నిర్వహించారు. అనంతరం నాగుల రాళ్ళకు ప్రత్యేక పూజలు అభిషేకములు నిర్వహించి నాగలరాళ్ల ప్రతిష్ట కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం లు ఆలయ ధర్మకర్త ఆంజనేయులు ఆచారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ పూజా కార్యక్రమాలకు మండల కేంద్రం నుండి గాక చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని నాగల రాళ్ళకు పూజలు చేశారు భక్తులకు నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.